http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

గురువారం 28 మే 2026

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## రక్షణ రంగంలో కీలక ముందడుగు

- స్టెల్త్ ఫైటర్ జెట్ ప్రాజెక్టు రేసులో 3 ప్రైవేట్ దిగ్గజాలు!
- 2027 మార్చి నాటికి కాంట్రాక్ట్ ఖరారు
- మొదటి ప్రోటోటైప్ విమానం 2028 నుంచి 2032 మధ్య తొలిసారి గాల్లోకి ఎగిరే అవకాశం


# తుమ్మిడిహట్టిపై చర్చించేందుకు సిద్ధం

- మహారాష్ట్ర సీఎంకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ
- తుమ్మిడిహట్టిపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామన్న రేవంత్ రెడ్డి
- చర్చల కోసం సమయమివ్వాలని లేఖలో విజ్ఞప్తి
- ఎఫ్ఆర్ఎల్ పెరిగినా మహారాష్ట్రలో ముంపు ప్రభావం తక్కువ ఉంటుందని వెల్లడి
- తుమ్మిడిహట్టి బ్యారేజీపై మహారాష్ట్ర సీఎంకు రేవంత్‌రెడ్డి లేఖ
- తుమ్మిడిహట్టిపై మహారాష్ట్రతో చర్చించేందుకు సిద్ధమని సీఎం లేఖ
- తెలంగాణ ప్రతినిధులకు మహారాష్ట్ర సమయం ఇవ్వాలని కోరిన సీఎం



హైదరాబాద్

మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. తుమ్మిడిహట్టి బ్యారేజీ అంశంపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఆ లేఖలో పేర్కొన్నారు. చర్చల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులకు సమయం ఇవ్వాలని, సమావేశానికి తేదీని ఖరారు చేయాలని విజ్ఞప్తి చేశారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టుకు 148 మీటర్ల ఎఫ్ఆర్ఎల్‌కు మహారాష్ట్ర ప్రభుత్వం గతంలో అంగీకరించిందని గుర్తు చేశారు. కానీ దీంతో ఉత్తర తెలంగాణ నీటి అవసరాలు తీరవని పేర్కొన్నారు. ఎఫ్ఆర్ఎల్ పెరిగితేనే గ్రావిటీ ద్వారా తెలంగాణకు నీళ్లు వస్తాయని తెలిపారు. ఎఫ్ఆర్ఎల్ పెంచినా మహారాష్ట్రలో ముంపు ప్రభావం తక్కువగానే ఉంటుందని పేర్కొన్నారు. తుమ్మిడిహెట్టి బ్యారేజ్ ఎత్తు, నిర్మాణంపై మహారాష్ట్రతో చర్చించేందుకు తెలంగాణ - మిగతా3లో



## లాజిస్టిక్స్‌లో తెలంగాణ జోరు

- రేవంత్ సర్కార్ చర్యలకు కేంద్ర ప్రభుత్వం ప్రశంసలు..
- జాతీయ లాజిస్టిక్స్ ర్యాంకింగ్స్ 2025లో తెలంగాణ రాష్ట్రం 'హై పెర్ఫార్మర్'గా నిలిచి మరో కీలక మైలురాయి
- గతంలో అచీవర్ కేటగిరీలో ఉన్న తెలంగాణ.. ఈసారి మరింత మెరుగైన స్థాయికి చేరుకోవడం విశేషం.
- కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన లాజిస్టిక్స్-2025 నివేదికలో రాష్ట్ర మౌలిక వసతుల అభివృద్ధి, పారిశ్రామిక ప్రోత్సాహకాలు, లాజిస్టిక్స్ రంగంలో తీసుకున్న చర్యలను ప్రత్యేకం



## ప్రధాని మోదీతో తమిళనాడు సీఎం విజయ్ భేటీ

- ముఖ్యమంత్రి అయ్యాక తొలిసారి
- తమిళనాడుకు మౌలిక, సంక్షేమ పథకాలకు, ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి
- 'సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్' (సీఏబీఎస్) ల్యాబ్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

## 'ఈ స్కామ్‌పై విచారణకు సిట్ ఏర్పాటు చేయాలి'

- సీబీఎస్ఈ (ఓఎస్ఎం) వివాదంపై రాహుల్ గాంధీ ఫైర్
- ఇటీవలే రిలీజైన సీబీఎస్ఈ 12వ తరగతి పరీక్షా ఫలితాలు
- కొత్తగా ప్రవేశపెట్టిన ఆన్‌స్క్రీన్ మార్కింగ్ (ఓఎస్ఎం) పద్ధతిపై తీవ్ర ఆందోళనలు
- ఈ విధానం కారణంగా తమ ఆన్సర్ షీట్లు తారుమారయ్యాయన్న కొందరు స్టూడెంట్స్



## తెలంగాణలో అకాల వర్షాలు

- తడిసి ముద్దైన ధాన్యం
- రైతును నిండా ముంచిన అకాల వర్షం
- పలు కొనుగోలు కేంద్రాల్లో తడిచిన ధాన్యం బస్తాలు
- ఆరబెట్టిన పంట ఆగమవడంతో లబోదిబోమంటున్న రైతులు
- చేతికొచ్చిన పంట చేజారడంతో కన్నీరుమున్నీరైన అన్నదాత





## అసోంలో 'ఉమ్మడి పౌర స్మృతి' బిల్లుకు ఆమోదం

- గిరిజనులకు మాత్రం మినహాయింపు
- అసోంలో యూనిఫామ్ సివిల్ కోడ్ (యూసీసీ) బిల్లుకు ఆమోదం
- ఇది ఓ రాజకీయ అజెండా అని కాంగ్రెస్ విమర్శ

## ఇందిరమ్మ జీవిత బీమా పథకం కోసం

# ఇంటింటి సర్వే

- ఘనంగా 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' ముగింపు వేడుకలు
- మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో ఆదేశాలు
- జూన్ 2 నుంచి రూ.5 లక్షలతో జీవితా బీమా పథకం ప్రవేశపెడుతున్నట్లు ప్రకటన



హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ జీవిత బీమా పథకం అమలుకు ఇంటింటి సర్వే చేయాలని మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం వర్తింపజేయాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రులు పేర్కొన్నారు. ప్రతి ఇంటికి సంబంధించిన సమగ్ర సమాచారం సేకరించాలని ఉపసంఘం సూచించింది. అర్హుల ఎంపిక కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలని తెలిపింది. పథకం ప్రయోజనాల సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపింది. ఈ బీమా పథకానికి ఒక విశిష్టమైన లోగో రూపొందించాలని నిర్ణయించింది. సర్వే పూర్తయిన ప్రతి ఇంటికీ ఈ లోగోతో స్టిక్కర్లను అతికించాలని సూచించింది. ఈ నేపథ్యంలో అన్ని శాఖలు తమ సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను వెంటనే - మిగతా3లో

## గురువారం సిద్ధరామయ్య రాజీనామా!

- మే30న కర్ణాటక కొత్త సీఎం ప్రమాణ స్వీకారం?
- గురువారం గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరిన సిద్ధరామయ్య
- రాజీనామా చేసేందుకేనా?



## సరిహద్దులకు 15 కి.మీ పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణాలు కూల్చేయాలి

- ఈ అంశంలో జీరో టోలరెన్స్ విధానాన్ని అమలు చేయాలన్న అమిత్ షా
- సరిహద్దు జిల్లాల కలెక్టర్లకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కేంద్ర హోంశాఖ నిర్ణయం
- పెద్ద పెద్ద వ్యాపార సంస్థలను తనిఖీ చేసి, వాటికి అందుతున్న నిధుల మూలాలను పరిశీలించాలి



# రక్షణ రంగంలో కీలక ముందడుగు

భారత వాయుసేన సామర్థ్యాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే ఐదో తరం స్వదేశీ స్టెల్త్ యుద్ధ విమానం అమ్కా అభివృద్ధిలో కీలక అడుగు పడింది. ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు రక్షణ మంత్రిత్వ శాఖ అధికారికంగా రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ జారీ చేసింది. ఇప్పటివరకు ప్రభుత్వ రంగానికే పరిమితమైన యుద్ధ విమానాల తయారీని, మోదీ ప్రభుత్వం తొలిసారిగా ప్రైవేట్ రంగానికి అప్పగించబోతోంది. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌ను పక్కన పెట్టి ప్రైవేట్ రంగానికి కేంద్రం పెద్దపీట వేసింది. అత్యంత ప్రతిష్టాత్మకమైన 15 వేల కోట్ల విలువైన ఈ మెగా ప్రాజెక్ట్ రేసులో మూడు ప్రైవేట్ దిగ్గజాలు నిలిచాయి.

శత్రువుల రాడార్లకు చిక్కకుండా దాడి చేయగల అత్యంత అధునాతన స్టెల్త్ యుద్ధ విమానాన్ని సొంతంగా తయారుచేసుకునేందుకు భారత్ వేగంగా అడుగులు వేస్తోంది. ఇప్పటివరకు దేశంలో తేజస్ వంటి ఫైటర్ జెట్లను ప్రభుత్వ రంగ సంస్థ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ మాత్రమే తయారు చేస్తూ వచ్చింది. కానీ, అమ్కా ప్రాజెక్ట్ నుంచి నూహాను పక్కన పెట్టి, ప్రైవేట్ రంగానికి రక్షణ శాఖ పెద్దపీట వేసింది. మొత్తం 7 కంపెనీలు పోటీ పడగా, సాంకేతిక పరిశీలన అనంతరం మూడు ప్రైవేట్ సంస్థలను ప్రభుత్వం షార్ట్‌లిస్ట్ చేసింది. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, ఎల్ అండ్ టీ – బెల్ కన్సార్టియం, భారత్ ఫోర్జ్ – బిఇఎంఎల్ కూటమి ఇందులో ఉన్నాయి. ఈ మూడు సంస్థలకు రక్షణ శాఖ టెండర్ పత్రాలను అందించింది. రాబోయే 2–3 నెలల్లో ఇవి తమ తుది బిడ్లను దాఖలు చేయాల్సి ఉంటుంది. 2027 మార్చి నాటికి కాంట్రాక్ట్ ఎవరికి దక్కుతుందనేది ఖరారు కానుంది. ఈ ఐదో తరం యుద్ధ విమానంలో రెండు ఇంజన్లు ఉంటాయి. ఇది సింగిల్ సీటర్. అంతర్గతంగా 1500 కిలోలు, బాహ్యంగా 5,500 కిలోల ఆయుధాలను ఇది మోసుకెళ్లగలదు. ఇంధన సామర్థ్యం 6,500 కిలోలు. 55,000 అడుగుల ఎత్తులో ఇది ప్రయాణించగలదు.



**ఆంధ్రప్రదేశ్‌కు భారీ పారిశ్రామిక ప్రాధాన్యం**

ఈ ప్రాజెక్ట్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు భారీ పారిశ్రామిక ప్రాధాన్యం దక్కబోతోంది. టెండర్ గెలుచుకున్న ప్రైవేట్ భాగస్వామి ఆంధ్రప్రదేశ్‌లోని పుట్టపర్తిలో కొత్తగా ఏర్పాటు చేయబోయే 650 ఎకరాల గ్రీన్‌ఫీల్డ్ ఫెసిలిటీలో ఈ యుద్ధ విమానాల నమూనాలను తయారు చేయాల్సి ఉంటుంది. పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులు 15 వేల కోట్లతో ఈ ప్రాజెక్ట్ నడుస్తుంది. ఐ=ఐూ పరిధిలోని ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ పర్యవేక్షణలో ప్రైవేట్ సంస్థ 5 అధునాతన యుద్ధ విమాన నమూనాలను, ఒక స్ట్రక్చరల్ టెస్ట్ ఎయిర్‌క్రాఫ్ట్‌ను ఇక్కడే నిర్మిస్తుంది.

**భారత వైమానిక దళానికి వెన్నుముక**

అమ్కా అనేది కేవలం ఒక యుద్ధ విమానం కాదు, భారత వైమానిక దళానికి వెన్నుముక కాబోయే అస్త్రం. శత్రువుల రాడార్ల కళ్లు కప్పి లోపలికి దూసుకెళ్లేలా దీనికి ప్రత్యేక 'స్టెల్త్ కోటింగ్, ఆయుధాలు లోపలే దాగి ఉండేలా అమరుస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచంలో కేవలం అమెరికా, చైనా, రష్యా వద్ద మాత్రమే ఇటువంటి ఐదో తరం యుద్ధ విమానాలు ఉన్నాయి. ూవీజూ విజయవంతమైతే, ఈ అగ్రరాజ్యాల సరసన భారత్ సగర్వంగా నిలబడుతుంది. విదేశాలపై ఆధారపడటం పూర్తిగా తగ్గుతుంది. ఐదో తరం యుద్ధ విమానాల తయారీ అత్యంత సంక్లిష్టమైనది. ఇందుకోసం సుదీర్ఘ సమయం పడుతుంది. ఈ ప్రాజెక్ట్ టైమ్‌లైన్ ప్రకారం మొదటి ప్రోటోటైప్ విమానం 2028 నుంచి 2032 మధ్య తొలిసారి గాల్లోకి ఎగిరే అవకాశం ఉంది. అన్ని రకాల పరీక్షలు పూర్తి చేసుకుని, 2035 నాటికి ఇది భారత వైమానిక దళంలో పూర్తిస్థాయిలో చేరనుంది. ప్రైవేట్ భాగస్వామ్యం వల్ల ఈ ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని రక్షణ నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సరిహద్దుల్లో చైనా, పాకిస్తాన్ సవాల్‌లను ఎదుర్కొనేందుకు, అలాగే రక్షణ రంగంలో స్వయంసమృద్ధి సాధించేందుకు అమ్కా ప్రాజెక్ట్ భారత్‌కు ఒక గేమ్ ఛేంజర్

# ప్రధాని మోదీతో తమిళనాడు సీఎం విజయ్ భేటీ

తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ చంద్రశేఖర్ బుధవారం ప్రధాని మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. విజయ్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రధానిని కలవడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఈ భేటీ సందర్భంగా ఇరువురు నేతలు పలు కీలక విషయాలపై చర్చలు జరిపారు. ముఖ్యంగా 'మేకెదాటు డ్యామ్' ప్రాజెక్టు, తమిళ మత్స్యకారుల అరెస్టుల గురించి విజయ్ మోదీతో మాట్లాడారు. ప్రభుత్వ అధికారిక ప్రకటన ప్రకారం, నెదర్లాండ్స్ పర్యటన సందర్భంగా అనైమంగళం రాగి శాసనాలను తిరిగి భారత్?కు తీసుకొచ్చినందుకు ప్రధాని మోదీకి, ముఖ్యమంత్రి విజయ్ కృతజ్ఞతలు తెలియజేశారు. దీనితోపాటు తమిళనాడు ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల ప్రారంభంలో సంప్రదాయకంగా రాష్ట్ర ప్రార్థన గీతం 'తమిళ తాయ్ వాళ్తు' పాడడం ఆనవాయితీగా వస్తోందని సీఎం విజయ్ ప్రధానికి వివరించారు. అయితే ఈ ఏడాది జనవరిలో కేంద్ర హోంశాఖ జారీ చేసిన ఒక సర్క్యులర్ తర్వాత, ప్రభుత్వ కార్యక్రమాల్లో జాతీయ గీతాన్ని ముందుగా పాడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వ కార్యక్రమాల ప్రారంభంలో ఎప్పటిలానే రాష్ట్ర ప్రార్థన గీతాన్ని పాడడానికి అనుమతిస్తూ తగిన వివరణ ఇవ్వాలని కేంద్ర హోంశాఖను ఆదేశించాలని విజయ్ ప్రధానిని కోరారు.



తమిళనాడులో 'సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్' (సీఏబీఎస్) ల్యాబ్‌ను ఏర్పాటు చేయాలని కూడా విజయ్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎంసీఏ) డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్, అలాగే సీఏబీఎస్ ఏర్పాటు చేయడంపై గత కొన్ని సంవత్సరాలుగా రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ)తో చర్చలు జరుగుతున్నాయని చెప్పారు.

కర్ణాటక డ్యామ్‌కు అనుమతి ఇవ్వొద్దు

కావేరీ నదిపై కర్ణాటక ప్రభుత్వం ప్రతిపాదించిన 'మేకెదాటు డ్యామ్?' ప్రాజెక్టు గురించి కూడా ప్రధాని మోదీతో విజయ్? మాట్లాడారు. 'ఈ మేకెదాటు ప్రాజెక్టు కోసం భూమి పూజ చేస్తామని కర్ణాటక ఉపముఖ్యమంత్రి ప్రకటన చేశారు. కావేరీ నీటి వివాదాల ట్రిబ్యునల్? ఇచ్చిన తుది తీర్పునకు, సుప్రీంకోర్టు ఆదేశాలకు ఇది పూర్తిగా విరుద్ధం' అని విజయ్ పేర్కొన్నారు. కర్ణాటక తలపెట్టిన ప్రాజెక్టు వల్ల తమిళనాడు రైతుల్లో తీవ్ర ఆందోళన కలిగించిందని ఆయన చెప్పారు. కావేరీ నదీ పరీవాహక ప్రాంతాలుగా ఉన్న తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల అనుమతి లేకుండా ఈ మేకెదాటు ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దని కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖను, సెంట్రల్? వాటర్ కమిషన్?ను ఆదేశించాలని మోదీని విజయ్ కోరారు.

శ్రీలంక నౌకాదళం తమిళనాడు మత్స్యకారులను అరెస్టు చేయడం, వేధించడం లాంటి ఘటనలు రోజురోజుకూ పెరిగిపోతుండడంపై సీఎం విజయ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం ఈ 2026 సంవత్సరంలోనే ఇలాంటి అరెస్టులు 12 సార్లు జరిగాయన్నారు. ప్రస్తుతం 58 మంది మత్స్యకారులు శ్రీలంక జైళ్లలోనే ఉన్నారని, అలాగే 266 ఫిషింగ్ బోట్లను శ్రీలంక స్వాధీనం చేసుకుందని ఆయన వివరించారు. మన మత్స్యకారులను, వారి బోట్లను వెంటనే విడుదల చేసేలా శ్రీలంక ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ప్రధానిని కోరారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి విజయ్?, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్?ను మర్యాదపూర్వకంగా కలిశారు. హస్తిన పర్యటనలో ఉన్న ఆయన కేంద్ర హోంమంత్రి అమిత్? షాతోపాటు కాంగ్రెస్ అగ్రనేతలు

# అసోంలో 'ఉమ్మడి పౌర స్మృతి' బిల్లుకు ఆమోదం

అసోం అసెంబ్లీ బుధవారం 'ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ) బిల్లు'ను ఆమోదించింది. ఈ బిల్లును సెలెక్ట్ కమిటీ పరిశీలన కోసం పంపాలని విపక్షాలు డిమాండ్ చేసినప్పటికీ హిమంత బిశ్వ శర్మ ప్రభుత్వం అందుకు అంగీకరించలేదు. మతంతో సంబంధం లేకుండా పెళ్లి, విడాకులు, వారసత్వం, సహజీవనం వంటి వ్యక్తిగత విషయాలపై అందరికీ ఒకే రకమైన చట్టాలను తీసుకురావాలనే లక్ష్యంతో అసోం ప్రభుత్వం సోమవారం ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. ఈ బిల్లు ద్వారా బహుభార్యత్వాన్ని నిషేధించాలని, సహజీవనం రిజిస్ట్రేషన్‌ను తప్పనిసరి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఈ బిల్లు అసోంలో నివసించే ఏ షెడ్యూల్ తెగలకు (ఎస్టీ)లకు వర్తించదు. యూసీసీ ప్రకారం, ఒకరి కంటే ఎక్కువ మందిని పెళ్లి చేసుకుంటే ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తారు. సహజీవనం చేసే జంటలు తమ బంధాన్ని రిజిస్ట్రేషన్ చేసుకోకపోతే 3 నెలల జైలు శిక్ష విధిస్తారు.

**జవహర్‌లాల్ నెహ్రూనే యూసీసీ కావాలన్నారు**

ఈ బిల్లు ఆమోదం పొందడానికి కొద్ది సేపటి ముందు అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. 1925లోనే పౌర ఉమ్మడి స్మృతిని మొదటిసారిగా సమర్థించింది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన గుర్తు చేశారు. అయితే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ (లౌకిక) పార్టీగా లేదని, కేవలం ఒక నిర్దిష్ట సమాజానికి ప్రతినిధిగా మారిపోయిందని ఆరోపించారు.

ఇకపై అసెంబ్లీలో 'ది యూనిఫామ్ సివిల్? కోడ్, అసోం, 2026'పై అడిగిన ప్రశ్నలకు సీఎం హిమంత బిశ్వ శర్మ సమాధానం ఇస్తూ, "ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్లుగా ఈ చట్టం బీజేపీ లేదా ఆర్?ఎస్?ఎస్? సిద్ధాంతాలపై ఆధారపడి లేదు. రాజ్యాంగంలోని ఆర్టికల్? 44 ఆధారంగానే రూపొందించాం. వాస్తవానికి యూసీసీకి పెద్ద చరిత్రే ఉంది. దీనిని 1925లో మొదటిసారి కాంగ్రెస్ పార్టీయే డిమాండ్ చేసింది. 1937లో స్వయంగా జవహర్?లాల్ నెహ్రూ దీనిని ప్రవేశపెట్టాలని సూచించారు. కానీ అదే కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు యూసీసీని



హిందూ, క్రైస్తవ, గిరిజనుల కోణం నుంచి కాకుండా ఖురాన్?, షరియా కోణం ద్వారా చూస్తూ వ్యతిరేకిస్తోంది" అని విమర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్? పార్టీని విమర్శిస్తూ హిమంత కీలక వ్యాఖ్యలు చేశారు. "అసెంబ్లీలో కాంగ్రెస్? వారి ఎమ్మెల్యేల కూర్పు చేస్తేనే వారు అన్ని కులాలు, మతాలు, వర్గాలకు ప్రాతినిధ్యం వహించడం లేదని, కేవలం ఒక నిర్దిష్ట సమాజానికే ప్రాతినిధ్యం వహిస్తున్నారని అర్థం అవుతోంది. కాంగ్రెస్ పార్టీ అసోంకు ప్రాతినిధ్యం వహించడం లేదు. 126 మంది సభ్యులున్న అసోం అసెంబ్లీలో కాంగ్రెస్?కు 19 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వారిలో 18 మంది ముస్లిం సమాజానికి చెందినవారు కాగా, ఒక్కరు మాత్రమే హిందువు" అని విమర్శించారు.

**అసోం ప్రజలకు అభినందనలు**

యూసీసీ బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో కేంద్ర హోం మంత్రి అమిత్?షా ఎక్స్? వేదికగా, అసోం ప్రజలకు అభినందనలు తెలిపారు. "ప్రధాని మోదీ నాయకత్వంలో, బీజేపీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి పౌరుడి కోసం ఒకే విధమైన చట్టాలు ఏర్పాటు చేస్తున్నాయి. ఉత్తరాఖండ్?, గుజరాత్? తర్వాత అసోం కూడా ఈ రోజు ఉమ్మడి పౌర స్మృతి బిల్లును ఆమోదించడం నాకు చాలా ఆనందంగా ఉంది" అని పేర్కొన్నారు.

**ఇది బీజేపీ రాజకీయ ఎజెండా**

అంతకుముందు, ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలు యూసీసీ బిల్లును తీవ్రంగా విమర్శించాయి. ఈ బిల్లులను బీజేపీ రాజకీయ ఎజెండా అని కొట్టిపారేశారు. ఈ బిల్లుపై ప్రజలతో పెద్ద ఎత్తున చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. అంతేకాదు ఈ ఉమ్మడి పౌర స్మృతి బిల్లు వల్ల మైనారిటీ మత వర్గాల హక్కులకు భంగం వాటిల్లుతుందేమోనని ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఆందోళన వ్యక్తం చేశారు. "యూసీసీలో పేర్కొన్న విషయాలన్నీ ఇప్పటికే వేర్వేరు చట్టాల రూపంలో అమలులో ఉన్నాయి. బాల్యవివాహాలు, బహుభార్యత్వం, పెళ్లిళ్లు–విడాకుల రిజిస్ట్రేషన్?, భరణం వంటి విషయాలన్నీ మన ప్రస్తుత చట్టాల పరిధిలో ఉన్నాయి. మరి అలాంటప్పుడు మళ్లీ యూసీసీ తీసుకురావడంలో అర్థం ఏమిటి? బీజేపీ కేవలం రాజకీయాలు చేయడానికే ఈ బిల్లును తీసుకొచ్చింది. ఇలా పౌరుల వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకోవడం ప్రజాస్వామ్యం అనిపించుకోదు. గిరిజనులను మినహాయించినప్పుడు ఈ చట్టాన్ని యూనిఫామ్? (అందరికీ సమానమైనది) అని ఎలా పిలుస్తారు?" అని కాంగ్రెస్? ఎమ్మెల్యే వాజెద్ అలీ చౌదరి ప్రశ్నించారు. నిరుద్యోగం, వరదల సమస్య, ప్రభుత్వ పాఠశాలల దుస్థితి వంటి ప్రజలు ఎదుర్కొంటున్న అసలైన సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికి హిమంత ప్రభుత్వం ఈ యూసీసీ బిల్లును తీసుకురావడానికి ప్రయత్నిస్తోందని వాజెద్ అలీ చౌదరి ఆరోపించారు. అయితే ప్రభుత్వం మాత్రం మతంతో సంబంధం లేకుండా పెళ్లి, విడాకులు, వారసత్వం, సహజీవనం వంటి వ్యక్తిగత విషయాలు అన్నింటికీ ఒకే రకమైన చట్టాలను అమలు చేయాలనేదే తమ ఉద్దేశమని స్పష్టం చేసింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే జాకీర్ హుస్సేన్ సిక్దర్ మాట్లాడుతూ, 2018 నాటి లా కమిషన్ కూడా ఈ బిల్లును పాస్ చేయడానికి అభ్యంతరం పెట్టిందని గుర్తు చేశారు. ఇక అసోం అసెంబ్లీలోని ఏకైక తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఎమ్మెల్యే షెర్మన్ అలీ అహ్మద్? ఈ బిల్లులోని నిబంధనలను వ్యతిరేకిస్తూ సభ నుంచి వాకౌట్

## సరిహద్దులకు 15 కి.మీ పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణాలు కూల్చేయాలి

దేశ సరిహద్దులకు 15 కిలోమీటర్ల పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణాలన్నీ కూల్చివేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధికారులను ఆదేశించారు. ఈ అంశంలో రాజీలేని విధానాన్ని అమలు చేయాలన్నారు. రాజస్థాన్‌లోని భారత్–పాక్ సరిహద్దు జిల్లాల్లో భద్రతా పరిస్థితులపై అమిత్ షా ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. దీనికి రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మతో పాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. సరిహద్దు ప్రాంతాల్లో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఆయా జిల్లా కలెక్టర్లకు అదనపు బాధ్యతలను అప్పగిస్తూ కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది.

**'వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రామ్'**

అలాగే సరిహద్దు ప్రాంతాల్లోని అన్ని బ్యాంకింగ్ లావాదేవీల్లో చట్టపరమైన, ఆర్థికపరమైన నిబంధనల అమలును పర్యవేక్షించాలని కేంద్ర హోంశాఖ పేర్కొంది. పెద్ద పెద్ద వ్యాపార సంస్థలను తనిఖీ చేసి, వాటికి అందుతున్న నిధుల మూలాలను పరిశీలించాలని తెలిపింది. మ్యూల్ అకౌంట్లు, నకిలీ కంపెనీ కార్యకలాపాలను ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తూ ఉండాలని సూచించింది. నకిలీ ఆధార్ కార్డులను గుర్తించడంతో పాటు సరిహద్దుల గుండా జరిగే స్మగ్లింగ్‌ను పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్లను హోంశాఖ ఆదేశించింది. సరిహద్దు జిల్లాల్లో జరుగుతున్న నేరాలు, డ్రగ్స్ మహమ్మారి వెనుక ఉన్న నెట్‌వర్క్‌లపై లోతైన అధ్యయనం చేయాలని సూచించింది. ఈ సమస్యలు మళ్లీ తలెత్తకుండా శాశ్వత పరిష్కారాలను అన్వేషించాలని స్పష్టం చేసింది. సరిహద్దు జిల్లాల జనాభాకు మద్దతుగా నిలవడానికి, మౌలిక సదుపాయాల కొరతను తీర్చడానికి వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా అమలు చేయాలని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ తన ప్రకటనలో తెలిపింది.

**360–డిగ్రీల భద్రతా కవచానికి ఏర్పాటు**

ప్రతి సరిహద్దు జిల్లాకు పౌరులు, ప్రభుత్వ యంత్రాంగం, భద్రతా సంస్థలతో కూడిన 360–డిగ్రీల భద్రతా కవచాన్ని ఏర్పాటు చేయాలని అమిత్? షా చెప్పారు. ముఖ్యంగా అంతర్గత సరిహద్దులకు 15 కిలోమీటర్ల పరిధిలో అక్రమ నిర్మాణాలపై జీరో టాలరెన్స్ విధానాన్ని కఠినంగా అమలు చేయాలని, అటువంటి నిర్మాణాలన్నింటినీ కూల్చివేయాలని హోం మంత్రి పిలుపునిచ్చారు. చొరబాట్లు, మాదకద్రవ్యాల స్మగ్లింగ్, ఆక్రమణలు, ఉగ్రవాదానికి నిధులు సమకూర్చడం, ఇతర సరిహద్దు నేరాల వంటి సమస్యలను పరిష్కరించడానికి బీఎస్ఎఫ్, సీబీడీటీ, ఎన్‌సీబీ, ప్రభుత్వ యంత్రాంగం భాగస్వామ్యంతో సరిహద్దు నిర్వహణకు సమన్వయ విధానం అవసరమన్నారు. ఈ సమావేశంలో సరిహద్దు గ్రామాల్లో అన్ని ప్రభుత్వ పథకాలు నూటికి నూరు శాతం అందేలా చూడాలని అమిత్? షా ఆదేశించారు. అలాగే సైబర్ నేరాలను ఎదుర్కోవడానికి '1930' కాల్ సెంటర్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ అంశాలపై రెండు నెలల తర్వాత తిరిగి సమీక్ష, అభిప్రాయ సేకరణ చేపడుతారని తెలిపారు. అంతేకాకుండా జిల్లాలు ఫలిత ఆధారిత చర్యలను నిర్ధారించుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అక్రమ వలసల ప్రభావం ఇప్పుడు కేవలం సరిహద్దు ప్రాంతాలకే పరిమితం కాలేదని కేంద్ర హోంశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వాటి ప్రభావం పట్టణ కేంద్రాలు, పారిశ్రామిక కారిడార్లు, గిరిజన ప్రాంతాలు, ఇతర సామాజికంగా, ఆర్థికంగా సున్నితమైన ప్రాంతాల వరకు విస్తరించిందని ఒక ప్రభుత్వ నోటిఫికేషన్ పేర్కొంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ ప్రకాష్ ప్రభాకర్ నవోలేకర్ నేతృత్వంలో జనాభా మార్పులపై ఉన్నత స్థాయి కమిటీ (హెచ్‌ఎల్‌సిడిసి) ఏర్పాటు చేసింది. ఢిల్లీ కేంద్రంగా పనిచేసే ఈ కమిటీలో సెన్సస్ కమిషనర్‌తో పాటు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపీఎస్ అధికారి బాలాజీ శ్రీవాస్తవ, డాక్టర్ షమికా రవి సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ ఏడాదిలోగా తన నివేదికను సమర్పిస్తుంది. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, జాయింట్ సెక్రటరీ (విదేశీయులు–1) ఈ కమిటీకి సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారని అమిత్? షా చెప్పారు.

## గురువారం సిద్ధరామయ్య రాజీనామా!

కర్ణాటకలో నాయకత్వ మార్పు దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. మంగళవారం ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీతో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ సమావేశమైన తర్వాత పరిణామాలు వేగంగా మారిపోతున్నాయి. సీఎం సిద్ధరామయ్య గురువారం రాజీనామా చేస్తారని విస్తృత ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో సిద్ధరామయ్య గురువారం గవర్నర్‌ను సమయం కోరడం, నాయకత్వ మార్పుపై అప్పుడే మాట్లాడతానని చెప్పడం ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా మే 30న కొత్త సీఎం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు కాంగ్రెస్ వర్గాల సమాచారం. మంగళవారం ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీతో జరిగిన భేటీలో నాయకత్వ మార్పుపై అసలు చర్చే జరగలేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ స్పష్టంగా చెప్పినప్పటికీ మార్పు దిశగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గురువారం కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్ అపాయింట్‌మెంట్ కోరినట్లు సీఎంఓ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ వర్గాల సమాచారం ప్రకారం సిద్ధరామయ్య తన రాజీనామాను గవర్నర్ గెహ్లోత్‌కు సమర్పించే అవకాశం ఉంది. సిద్ధరామయ్య తన అధికారిక నివాసం 'కావేరి'లో గురువారం ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, ఇతర మంత్రివర్గ సహచరులతో అల్పాహార సమావేశం నిర్వహించనున్నారు. మాజీ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా బెంగళూరులోని విధాన సౌధలో ఆయనకు సీఎం నివాళులు అర్పించారు. తర్వాత సీఎం మార్పునకు సంబంధించి అడిగిన ప్రశ్నలపై గురువారమే మాట్లాడతానని సిద్ధరామయ్యచెప్పారు.

**విడివిడిగా కలిసిన నేతలు**

ఢిల్లీలో మంగళవారం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలు సిద్ధరామయ్య, శివకుమార్‌లతో విడివిడిగా సమావేశయ్యారు. వారితో సుదీర్ఘ చర్చలు జరిపారు. ఈ సందర్భంగా పదవి నుంచి తప్పుకోవాలని సిద్ధరామయ్యను అధిష్టానం కోరినట్లు సమాచారం. సిద్ధరామయ్యకు రాజ్యసభ స్థానం, కేంద్ర స్థాయిలో కీలక పాత్ర ఇవ్వజూపినట్లు వచ్చాయి. అయితే రాజ్యసభ ఎన్నికలు, కర్ణాటక శాసనమండలి ఎన్నికల గురించే చర్చించినట్లు సమావేశం తర్వాత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చెప్పారు. నాయకత్వ మార్పు గురించి కాదని చెప్పారు.

## 'ఈ స్కామ్‌పై విచారణకు సిట్ ఏర్పాటు చేయాలి'

సీబీఎస్ఈ 12వ తరగతి పరీక్షా ఫలితాలు భారీ అవకతవకలతో నిండిపోయాయని కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ మొత్తం కుంభకోణం వెనుక ఉన్న నిజానిజాలను వెలికితీసేందుకు స్వతంత్రంగా న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అందుకోసం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో గ్లోబరేనాగా పనిచేస్తున్నప్పుడు వివాదాల్లో చిక్కుకున్న కోఎంప్ట్‌కు సీబీఎస్ఈ కాంట్రాక్టును ఎందుకు ఇచ్చారని కేంద్ర సర్కార్‌ను ప్రశ్నించారు. కోఎంప్ట్ యాజమాన్యానికీ, ప్రధాని మోదీ ప్రభుత్వానికీ మధ్య ఉన్న సంబంధం ఏంటని ప్రశ్నించారు. కాగా, సీబీఎస్ఈ 12వ తరగతిలో ఈ ఏడాది కొత్తగా ప్రవేశపెట్టిన ఆన్‌స్క్రీన్ మార్కింగ్ (ఓఎస్ఎం) పద్ధతిపై తీవ్ర ఆందోళనలు వ్యక్తం అయ్యాయి. ఈ విధానం కారణంగానే తమ సమాధాన పత్రాలు తారుమారయ్యాయని కొందరు విద్యార్థులు ఆరోపించారు. దీంతో తీవ్ర దుమారం రేగింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

**'విద్యార్థులు, వారి తల్లిదండ్రులు దిగ్భ్రాంతికి గురయ్యారు'**

మూల్యాంకన వ్యవస్థలో జరిగిన అవకతవకల కారణంగా దాదాపు 18.5 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ వివాదం ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ ఉద్దేశపూర్వక కుట్రను సూచిస్తోందని అన్నారు. మూల్యాంకన వ్యవస్థకు సంబంధించిన కాంట్రాక్టుల కేటాయింపుపై కూడా ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. "సీబీఎస్ఈ ఫలితాల స్కామ్‌తో దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఇక మోదీజీ విషయానికొస్తే? ఎప్పటిలాగే ఈ విషయంపై ఆయన దగ్గర సమాధానాలు లేవు. జవాబుదారీతనం లేదు." అని రాహుల్ గాంధీ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. "సీబీఎస్ఈ పరీక్షా ఫలితాల నిర్వహణ బాధ్యత అప్పగించిన కోఎంప్ట్ సంస్థ గతంలో 2019లో తెలంగాణలో గ్లోబరేనా పేరుతో పనిచేస్తూ ఇలాంటి దుశ్చర్యలకే పాల్పడింది. పేరు మారినా ఆ సంస్థ ఉద్దేశం, స్వభావం మారలేదు. ఆ సంస్థ చరిత్ర బహిరంగంగానే ఉన్నప్పటికీ, లెక్కచేయకుండా సీబీఎస్ఈ కాంట్రాక్టును దానికి

అగ్నిధార

## సంపాదకీయం

# పొంచి ఉన్న నీటి ముప్పు

ఈ జీవికైనా సరే పీల్చేగాలి తర్వాత తాగే నీరు అత్యంత ముఖ్యం. అందువల్లే నీరు ఉన్నచోటే ఈ భూమండలం మీద సంస్కృతులు ఏర్పడ్డాయి. నగరాలు నిర్మాణమయ్యాయి. జీవజాతులు అభివృద్ధి చెందాయి. నీరు లేని చోట ఇప్పటికీ నిర్మానుష్యమైన వాతావరణం కనిపిస్తూ ఉంటుంది. అందువల్లే జలాన్ని జగతికి బలం అని పిలుస్తుంటారుఈ భూమండలంలో సముద్రాలు ఎక్కువగా ఉంటాయి. చాలా తక్కువ శాతం లో తాగునీటి వనరులు అందుబాటులో ఉంటాయి. తాగునీటిని సక్రమంగా వినియోగించుకుంటే ఇబ్బందులు ఉండవు. అలా కాకుండా ఇష్టానుసారంగా వాడితే ఇబ్బందులు ఎదురవుతుంటాయి. నీటిని విచ్చలవిడిగా వాడటం.. జల వనరులను పరిరక్షించుకోకపోవడంతో ఈ ప్రపంచంలో చాలామంది తాగునీటి కొరతను ఎదుర్కొంటున్నారు. పైగా అభివృద్ధి పేరుతో అడవులను నాశనం చేయడంవల్ల వర్షాలు అంతగా కురవడం లేదు. పైగా కాంక్రీట్ జంగిల్ పెరిగిపోవడంతో భూమిలోకి నీరు ఇంకడం పూర్తిగా తగ్గిపోతుంది. అందువల్లే నీటి కొరత తీవ్రంగా ఉంటున్నది.మనదేశంలో కూడా నీటి కొరతతో ఇబ్బంది పడే రాష్ట్రాలు చాలానే ఉన్నాయి. ఆమధ్య మహారాష్ట్రలోని లాతూర్ ప్రాంతానికి ప్రత్యేక రైలు భోగిలలో నీటిని తరలించారు. సైనికుల పహారా మధ్య నీటిని సరఫరా చేశారు. దీనినిబట్టి నీటి కొరత ఏర్పడితే జనజీవనం ఏ స్థాయిలో అవస్థ పడుతుందో ఇది కళ్లకు కట్టింది. ఇప్పుడు ఇటువంటి కష్టాలను మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్నారు. మధ్యప్రదేశ్ పూర్తిగా అటవీ రాష్ట్రం. ఇక్కడ చాలా గ్రామాలు దూరం గా ఉంటాయి. ఈ గ్రామాలలో ప్రస్తుతం తాగునీటి కష్టాలు తీవ్రంగా ఉన్నాయి.మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని కార్గోనే జిల్లాలోని భగవాన్య గ్రామపంచాయతీ పరిధిలోని సర్బాద్ అనే గ్రామంలో తాగునీటి కొరత తీవ్రంగా ఉంది. ఈ నేపథ్యంలో అక్కడ తాగునీటి కోసం ప్రజలు నరకం చూస్తున్నారు. సర్బాద్ గ్రామంలో తాగునీటి కోసం బాలికలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో వారు నీటిని సేకరిస్తున్నారు. బావిలో కనీసం తాడు కూడా లేదు. గుడ్డలను తాడుగా మార్చుకొని.. ఆ బాలికలు బావిలో నీటిని తీసుకొని పైకి ఎక్కుతున్నారు. ఏ మాత్రం పట్టు తప్పినా సరే బాలికలు గాయపడడం ఖాయం. రాజస్థాన్‌లోని పెద్ద నగరాల్లో ఒకటైన జైసల్మేర్ ప్రజలు నీటి కోసం అల్లాడుతున్నారు. గత పది రోజులుగా నగరంలో నీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గోల్డెన్ సిటీగా పేరున్న జైసల్మేర్.. ఇప్పుడు నీటి కొరతతో సతమతమవుతోంది. జైసల్మేర్ ఎడారి ప్రాంతం. ఒక పక్క ఎండలు మండిపోతున్నాయి. గరిష్ట ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదయ్యాయి. వడగాల్పుల ప్రభావం ఎక్కువగా ఉంది. ఇలాంటి సమయంలో నీటి కొరత అంటే అక్కడి ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు.నల్లాల నుంచి నీటి సరఫరా ఆగిపోయి 10 రోజులవుతోంది. దీంతో ట్యాంకర్ల ద్వారా స్థానికులకు నీళ్లు సరఫరా చేస్తున్నారు. మున్సిపల్ ట్యాంకర్ల ద్వారా నాలుగైదు రోజులకు ఒకసారి మాత్రమే నీళ్లు సరఫరా చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదన్నారు. పది రోజులుగా నీళ్లు రావడం లేదని అధికారులకు చెప్పినా, రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినా ఫలితం లేదని ప్రజలు వాపోతున్నారు. నీటి కొరతపై అధికారులు స్పందిస్తూ స్థానిక కాలువకు సంబంధించిన నిర్వహణ పనుల వల్ల ప్రజలకు నీటి సరఫరాలో అవాంతరం ఏర్పడిందన్నారుప్రస్తుతం గ్రేటర్ లో1.30 కోట్ల జనాభాకు రోజుకు 813.28 ఎంజీడీల డిమాండ్ ఉండగా, ప్రస్తుతం వాటర్?బోర్డు 560 ఎంజీడీలు మాత్రమే సరఫరా చేయగలుగుతోంది. ఈ లెక్కన లోటు 253.28 ఎంజీడీలుగా ఉంది. అయితే, 2027 ఆఖరు నాటికి సిటీలో జనాభా1.57 కోట్లకు చేరుకుంటుందని, అప్పుడు నీటి డిమాండ్? 835 ఎంజీడీలు ఉండొచ్చని అధికారులు అంచనా వేశారు. అప్పటి వరకు గోదావరి 2, 3 దశలు పూర్తయితే 869 ఎంజీడీలు సమకూరుతుందని, ఇంకా 34 ఎంజీడీల మిగులు ఉంటుందంటున్నారు. 2030 నాటికి జనాభా 1.60 కోట్లకు చేరితే నీటి డిమాండ్?867.28 ఎంజీడీలకు చేరుకుంటుందని, అప్పటికీ సరఫరా సామర్థ్యం 869 ఎంజీడీలు ఉంటుందన్నారు. అయినా,1.72 ఎంజీడీల మిగులు ఉంటుందన్నారు. ఇక 2035 నాటికి జనాభా 1.73 కోట్లు.. డిమాండ్? 921.05 ఎంజీడీలు ఉంటుందని, సరఫరా సామర్థ్యం 869 ఎంజీడీలు కొనసాగుతుందని, అప్పుడు మాత్రమే 52.05 ఎంజీడీల కొరత ఉండే అవకాశం ఉందని అంచనా వేశారు. 2050 నాటికి నగర జనాభా 2.08 కోట్లకు చేరుతుందని భావిస్తుండగా నీటి డిమాండ్?రోజుకు 1,114.02 ఎంజీడీలు ఉంటుందని అంచనా వేశారు. అప్పుడు సరఫరా చేసే సామర్థ్యం మైనస్? 71 ఎంజీడీలకు పడిపోతుందని భావిస్తున్నారు. అప్పటి వరకూ ఇప్పుడు అనుకున్న అన్ని ప్రాజెక్టులు పూర్తయినా నీటి కొరత ఉంటుందని, అందుకని కొత్త వనరుల కోసం ప్రయత్నాలు చేయాల్సి ఉంటుందని అధికారులుచెబుతున్నారు. నగరం దక్కన్?ఏరియా కావడం వల్ల నీటి వనరులు తక్కువగానే ఉన్నాయి. మన దగ్గర హిమాయత్?సాగర్?, ఉస్మాన్?సాగర్? మాత్రమే ఉన్నాయి. సంగారెడ్డిలో సింగూరు, మంజీరా, నల్గొండ జిల్లాలో నాగార్జున సాగర్, ?పెద్దపల్లి జిల్లాలో ఎల్లంపల్లి ఉన్నాయి. సుదూర ప్రాంతాల నుంచి నగరానికి పైప్?లైన్? ద్వారా నీటిని తరలిస్తున్నారు. 2050 నాటికి ఊహించిన దానికన్నా జనాభా విస్ఫోటనం ఉంటే నీటి కొరతతో ఇబ్బంది తప్పకపోవచ్చని భావిస్తున్నారు. అందుకే కొత్త ప్రాజెక్టులు ఏం చేపట్టాలన్నదానిపై కసరత్తు చేస్తున్నారు. అలాగే, నీటి పొదుపుపై ప్రచారం

# ప్రధాని.. మీడియాతో ఎందుకు మాట్లాడరు?

మోదీ మూడు టర్మ్‌ల పాలనా కాలంలో తొలిసారి విదేశీ గడ్డపై చేదు అనుభవం నార్వేలో ఎదురైంది. మానవ హక్కులు, పత్రికా స్వేచ్ఛపై దాడి గురించి మోదీని మహిళా జర్నలిస్టు హెల్లే లింగ్ ప్రశ్నించారు. ఆయన సమాధానం ఇవ్వలేదు. భారత ఎంబసీ అధికారుల మీడియా సమావేశంలోనూ సదరు జర్నలిస్టు అదే ప్రశ్నను అడిగారు. అనంతరం ఈ రెండు విషయాలు సోషల్ మీడియాలో సంచలనంగా మారాయి. ఆ తర్వాత నార్వేలో ప్రముఖ పత్రిక 'ఆఫ్టెన్ పోస్టెన్' లో మన ప్రధాని గురించి వివాదాస్పద కార్టూన్ ప్రచురితం కాగా అది కూడా చర్చకు దారితీసింది. మోదీ తీరు, నార్వే పర్యటనలో ఎదురైన అనుభవాలు, జవాబుదారీతనంపై విస్తృత చర్చ జరుగుతున్నది. బీజేపీ పాలనలో దేశంలో మీడియా స్వేచ్ఛ ఎట్లా ఉన్నదో అందరికీ అనుభవంలో ఉన్నదే. మీడియా స్వేచ్ఛలో మన ర్యాంకు 157వ స్థానంలో ఉన్నదని సదరు హేలి లింగ్ చెప్పిన తర్వాత ఆ విషయంపై కూడా రాజకీయ వర్గాలతోపాటు జన సంభాషణల్లో భాగమైంది. ఇక్కడ గమనించాల్సిన విషయాలు రెండు ఉన్నాయి. గతంలో మన దేశ ప్రధాన మం త్రులు చాలామంది వీదేశాల్లో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ప్రస్తుత ప్రధాన మంత్రి మోదీ మాత్రం విదేశాల్లో కాదు, మన దేశంలో కూడా ఇప్పటివరకు ప్రెస్‌మీట్‌లు నిర్వహించలేదు. ఇంత పెద్ద ప్రజాస్వామ్య దేశానికి పెద్దగా వ్యవహరిస్తున్న వారు తమ విధానాల గురించి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ఉంటుంది. అంతెందుకు ప్రధాన మంత్రులు విదేశీపర్యటనల్లో ఉన్నప్పుడు విమానంలో కూడా మీడియాతో



మాట్లాడిన సందర్భాలు ఉన్నాయి. మన్మోహన్‌సింగ్ పీఎంగా ఉన్నప్పుడు విమానంలోనూ మీడియాతో మాట్లాడేవారు. ఇందిరాగాంధీ కూడా అంతే. మీడియాతో వాజ్‌పేయి సన్నిహితంగా ఉండే వారు. కానీ ఇలాంటి సందర్భాలు పన్నెండేండ్లుగా ఒక్కటైనా లేదు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాన స్రవంతి మీడియా వ్యవహరిస్తున్న తీరు గురించి సోషల్ మీడియాలో ఎలాంటి అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయో చూడొచ్చు. కొంత మంది జర్నలిస్టులపై కేసులు నమోదయ్యాయి. అందులో కొందరిపై దేశ ద్రోహం కేసులు కూడా పెట్టారు. ప్రశ్నించే వారిని టార్గెట్‌గా చేసుకొని సోషల్ మీడియాలో మోదీ అభిమానులు భారీ ఎత్తున ట్రోల్స్ చేస్తున్నారు. ఆర్టికల్ 19, ఆర్టికల్ 21 గురించి పన్నెండేండ్లుగా రాజకీయ శిబిరాల్లో, మీడియా సంస్థల్లో చర్చ జరుగని రోజు లేదు. ఒకప్పుడు ఇందిరాగాంధీ విధించిన ఎమెర్జెన్సీ గురించి బీజేపీ నాయకులు పదే పదే విమర్శిస్తుంటారు. కానీ ఇప్పుడు అంతకు మించిన రోజులున్నాయని విపక్షాలు, ప్రజా హక్కుల సంఘాలు మండిపడుతున్నాయి. గతంలో కేంద్ర ప్రభుత్వాల పని తీరుపై భిన్న కోణాల్లో వార్తలు ప్రచురణ, ప్రసారం అయ్యేవి. కానీ నేడు మోదీ ప్రభుత్వ విధానాల గురించి వివిధ కోణాల్లో వార్తలు ఇస్తున్న సంస్థలు అరుదు. నేషన్ వాంట్సూ నో అంటూ గొంతు చించుకొనే జర్నలిస్టులు కూడా మోదీ మూడోసారి ప్రధాని అయిన తర్వాత ఎందుకో పెద్దగా చించుకోవడంలేదు. ఎవ్వరైనా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే వాళ్లపై దేశ ద్రోహులు అంటూ బురదజల్లటం బీజేపీ వర్గాల నిత్యకృత్యం. ఈ తరహా అనారోగ్యకరమైన వాతావరణంపై చాలా మందిలో ఆందోళన కూడా ఉన్నది. మన కంటే చాలా చిన్న దేశాలు మీడియా స్వేచ్ఛలో, మావన హక్కుల పరిరక్షణలో అగ్రభాగంలో ఉన్నాయి. వారి నుంచి మనం నేర్చుకోవాల్సింది చాలానే ఉన్నది. మన ప్రధాన మంత్రిని పాములు పట్టే వ్యక్తిగా నార్వే పత్రికవేసిన కార్టూన్‌ను భారతీయులుగా వ్యతిరేకించాల్సిందే. అయితే అక్కడి రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు మోదీ ఎందుకు సమాధానం చెప్పలేకపోయారనేది కూడా మనం ప్రశ్నించాల్సిందే. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశ ప్రతిష్టను ప్రపంచం ముందు ఇనుమడింప చేసేలా మోదీ వ్యవహరించి ఉంటే బావుండేది కదా అని భారతీయుల అభిప్రాయం. నార్వే, నెదర్లాండ్స్, ఎస్టోనియా, డెన్మార్క్, స్వీడన్ లాంటి దేశాలు పత్రిక స్వేచ్ఛ విషయంలో మొదటి ఐదు స్థానాల్లో ఉన్నాయి. మన దేశం ఎందుకు 157 వ స్థానంలో ఉందో పాలకులే కాదు బుద్ధి జీవులు కూడా ఆలోచించాల్సిన

# అవకాశవాదమే కాంగ్రెస్ అసలు సిద్ధాంతం

రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శత్రువులు ఉండరనే నానుడిని అత్యంత క్రూరంగా ఆచరణలో పెట్టిన పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ మాత్రమే. అధికారం ఒక్కటే పరమావధిగా భావిస్తూ, అవసరం ఉన్నప్పుడు మిత్రపక్షాలను భుజాన వేసుకుని.. అవసరం తీరాక వాటిని నట్టేట ముంచేయటం ఆ పార్టీ రాజకీయ సంస్కృతిగా మారింది. తాజాగా తమిళనాడులో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు ఈ విమర్శలకు మరింత బలం చేకూరుస్తున్నాయి. రెండు దశాబ్దాలకు పైగా కొనసాగిన డీఎంకే–కాంగ్రెస్ అనుబంధం ఒక్కసారిగా తెగిపోవటం, ఇటీవల జరిగిన ఆ రాష్ట్ర శాసనసభ ఎన్నికల ఫలితాలు వచ్చిన మరుసటిరోజే అధికార పార్టీ టీవీకేతో కాంగ్రెస్ కొత్త రాజకీయ సమీకరణాలకు శ్రీకారం చుట్టటం డీఎంకే వర్గాలను దిగ్భ్రాంతికి గురి చేసింది. డీఎంకే నేతల ఆవేదనలో ఒక ప్రధాన అంశం ఉన్నది. కాంగ్రెస్‌తో తమకు ఎదురైన చేదుఅనుభవం ఇదే మొదటిసారి కాదని, గతంలోనూ ఇలాగే వెన్నుపోటు రాజకీయాలకు పాల్పడిందని వారు గుర్తుచేస్తున్నారు. నిజానికి తమిళ రాజకీయాల్లో కాంగ్రెస్ నయవంచన చరిత్ర 1980 నుంచే మొదలైందని డీఎంకే వర్గాలు చెప్తున్నాయి. ఇందిరాగాంధీ హయాంలో 1980 లోక్‌సభ ఎన్నికల్లో తొలిసారిగా కాంగ్రెస్–డీఎంకే కూటమి ఏర్పడింది. అప్పట్లో ఈ కూటమి 39 స్థానాల్లో 37 గెలుపొంది సంచలన విజయాన్ని నమోదు చేసింది.

ఆ విజయాన్ని అడ్డంగా పెట్టుకుని అప్పటి ఎంజీఆర్ ప్రభుత్వాన్ని కేంద్రంలోని ఇందిరా సర్కార్ రద్దు చేసి.. రాష్ట్రపతి పాలన విధించింది. అయితే ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ ఎంజీఆర్ ఘనవిజయం సాధించారు. దీంతో కాంగ్రెస్ ఒక్కసారిగా తన వైఖరిని మార్చుకుని డీఎంకేను పక్కనబెట్టి, అన్నాడీఎంకేతో చేతులు కలిపింది. అప్పుడే డీఎంకేకు కాంగ్రెస్ రాజకీయ స్వభావం మొదటిసారి అర్థమైంది. ఇదే ధోరణి 1991లో మరింత స్పష్టంగా కనిపించింది.

ఎల్టీటీఈకి మద్దతిచ్చారనే ఆరోపణలతో కరుణానిధి ప్రభుత్వాన్ని రద్దు చేయించటంలో కాంగ్రెస్ కీలక పాత్ర పోషించింది. కేంద్రంలో చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని అడ్డంపెట్టుకుని తమిళనాడులో డీఎంకే ప్రభుత్వాన్ని కూల్చివేయటం అప్పట్లో పెద్ద రాజకీయ కలకలానికి దారితీసింది.

**జైన్ కమిషన్ పేరుతో మరో దెబ్బ**

అంతటి చేదు అనుభవాల తర్వాత కూడా1996లో డీఎంకే కాంగ్రెస్‌కు మద్దతుగా కేంద్రంలో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలో చేరింది. కానీ 1998లో రాజీవ్ గాంధీ హత్యపై జైన్ కమిషన్ నివేదికను సాకుగా చూపి కాంగ్రెస్ మళ్లీ డీఎంకేను టార్గెట్ చేసింది. జైన్ కమిషన్ నివేదికలో రాజీవ్ హత్యకు పాల్పడిన ఎల్టీటీఈ సభ్యులకు డీఎంకే మహిళా నేత సుబ్బులక్ష్మి జగదీశన్ సహకారం లభించి ఉంటుందని అనుమానం వ్యక్తం చేయటం అప్పట్లో పెద్ద దుమారం రేపింది. జైన్ కమిషన్ నివేదికను ఒక కారణంగా చూపి...డీఎంకేకు చెందిన మంత్రులు రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది.ట ఈ నేపథ్యంలో కేంద్రంలోని ఐకే గుజ్రాల్ ప్రభుత్వం కూలిపోయింది. ఇక్కడ కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాల అసలు రూపం బయటపడిందనే విమర్శలు వచ్చాయి. ఎందుకంటే..జైన్ కమిషన్ నివేదికను చూపించి డీఎంకేను దెబ్బతీసిన అదే కాంగ్రెస్..2004లో యూపీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డీఎంకే నాయకురాలు సుబ్బులక్ష్మి జగదీశన్‌కు కేంద్రమంత్రి పదవి ఇచ్చింది. జైన్ కమిషన్ నివేదిక విషయంలో ఒక్కసారిగా ఎలా మనసు మార్చుకున్నదనే ప్రశ్నకు కాంగ్రెస్ ఎప్పుడూ సమాధానం చెప్పలేదు. తమతో 22 ఏండ్ల అనుబంధాన్ని ఒక్కసారిగా తెంచుకుని, అధికారంలో భాగస్వామ్యం కోసం తమిళనాట విజయ్ నేతృత్వంలోని టీవీకేతో కాంగ్రెస్ చేతులు కలుపటం డీఎంకే నేతలకు తీవ్ర ఆగ్రహం తెప్పించింది. ఈ చర్యతో నాటి ఇందిరాగాంధీ కాలం నుంచి నేటి రాహుల్ గాంధీ నాయకత్వం వరకు కాంగ్రెస్ సంస్కృతిలో మార్పు రాలేదని మండిపడుతున్నారు. కేరళలోనూ కాంగ్రెస్‌పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికల్లో పినరయ్ విజయన్ బీజేపీతో రహస్య అవగాహన కుదుర్చుకున్నారని రాహుల్ చేసిన వ్యాఖ్యలను కమ్యూనిస్టు పార్టీలు ఖండించాయి. ఇండి కూటమిలో కలిసి పనిచేస్తూనే, రాష్ట్ర రాజకీయాల్లో ఇలాంటి నీచమైన ఆరోపణలు చేయటం కాంగ్రెస్ ద్వంద్వవైఖరికి నిదర్శనమని వామపక్షాలు విమర్శిస్తున్నాయి.

ఇక్కడ కాంగ్రెస్ గుర్తుంచుకోవాల్సిన ఒక కీలక అంశం ఉన్నది. తమిళనాడు, కేరళలో రాజకీయ లబ్ధి కోసం మిత్రపక్షాలను దెబ్బతీయటం తాత్కాలికంగా ఉపయోగపడవచ్చు. కానీ జాతీయ రాజకీయాల్లో ఇండి కూటమి మనుగడ డీఎంకే, లెఫ్ట్ పార్టీల మద్దతుపైనే ఆధారపడి ఉన్నది. రానున్న రోజుల్లో పార్లమెంట్‌లో కీలక ఓటింగ్ జరిగితే డీఎంకే ఎంపీల మద్దతు లేకుండా కాంగ్రెస్ ఏమీ చేయలేని పరిస్థితి రావచ్చు. దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ ప్రత్యామ్నాయ శక్తిగా మారుతుందని రాహుల్ చేస్తున్న ప్రకటనకు జనం నుంచి సరైన స్పందన లేకపోవటానికి ఈ అవకాశవాద రాజకీయాలే కారణమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మిత్రపక్షాలను ఉపయోగించుకుని వదిలేయటం, అధికారమే లక్ష్యంగా రాజకీయ సంబంధాలను తిరగరాయటం వంటి ధోరణులు తాత్కాలిక లాభాలు ఇవ్వవచ్చు. కానీ దీర్ఘకాలంలో అవే పార్టీ విశ్వసనీయతను దెబ్బతీస్తాయి. తమిళనాడులో డీఎంకే ఆగ్రహం, కేరళలో లెఫ్ట్ పార్టీల అసంతృప్తి, తెలంగాణలో కాంగ్రెస్‌పై ఇంకా పూర్తిగా చెరిగిపోని అనుమానాలు. ఇవన్నీ ఒక భావనను కలిగిస్తున్నాయి. అవకాశవాదంతో రాజకీయాలు నడపవచ్చు

# కాంగ్రెస్, ఎస్పీ పొత్తు సాధ్యమేనా

**లక్నో :** యూపీలో తిరిగి అధికారాన్ని చేపట్టాలని సమాజ్ వాదీ పార్టీ ఎత్తుగడలు వేస్తోంది. వరుసగా మూడు సార్లు బీజేపీ యూపీని పాలిస్తోంది. మాయావతి సారథ్యంలోని బీఎస్పీ అంత బలంగా లేదు. దీంతో ఆ ప్లేస్ ని భర్తీ చేయాలని అఖిలేష్ యాదవ్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.2024 లో బీజేపీని నిలువరించడానికి ఏ ఫార్ములా అయితే ఫాలో అయ్యారో.. 2027 అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ అదే ఫార్ములతో వెళ్లాలని నిర్ణయించారు.కాంగ్రెస్ తో పొత్తును కొనసాగించడానికే అఖిలేష్ మొగ్గు చూపుతున్నారు. అయితే.. రెండు రోజుల క్రితమే కాంగ్రెస్ నేతలు బీఎస్పీ అధినేత్రి మాయావతి ఇంటికి వెళ్లి కలిశారు. దీంతో అఖిలేష్ అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. అందుకే వెంటనే కాంగ్రెస్ తోనే వుంటానని, సీట్ల సమస్య సమస్యే కాదని, విజయమే ముఖ్యమని ఠక్కుమని చెప్పుకొచ్చారు.కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ తన పార్లమెంటరీ నియోజకవర్గమైన రాయ్‌బరేలీ నుండి 'మిషన్ 2027'కు శంఖారావం పూరించారు. సీట్ల పంపకాల చర్చల సమయంలో తమ వాదనలను బలంగా వినిపించే లక్ష్యంతో, రాష్ట్రంలో అభ్యర్థులను మరియు పోటీ చేసే స్థానాలను ఎంపిక చేసే ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది.మరోవైపు యూపీ ఎన్నికల్లో సమాజ్ వాదీతో పొత్తు కొనసాగుతుందని కాంగ్రెస్ కూడా ప్రాథమికంగా పేర్కొంటోంది. అయితే.. సీట్ల పంపకం విసయంలోనే భిన్నాభిప్రాయాలు వున్నాయి. గతంలో రెండు సందర్భాల్లో కాంగ్రెస్, ఎస్పీతో పొత్తు పెట్టుకుని




ఎన్నికల్లో పోటీ చేసింది. తత్ఫలితంగా, ఒక ప్రశ్న ఉత్పన్నమవుతోంది: 2027లో ఎస్పీ మరియు కాంగ్రెస్ మధ్య సీట్ల పంపకానికి 2017 ఎన్నికల ఫలితాలు ప్రాతిపదికగా నిలుస్తాయా, లేక 2024లో అనుసరించిన సూత్రాన్నే ఇక్కడ కూడా వర్తింపజేస్తారా? అని ప్రశ్నలు వస్తున్నాయి.యూపీ రాజకీయాల్లో కాంగ్రెస్ ? ఎస్పీ మధ్య పొత్తు వచ్చినప్పుడల్లా సీట్ల పంపకమే ప్రస్తావనకు వస్తుంది. ఉత్తరప్రదేశ్‌లో ఎస్పీ–కాంగ్రెస్ కూటమి చెక్కుచెదరకుండా కొనసాగుతుందా? ఎస్పీతో పొత్తు విషయంలో రాహుల్ గాంధీ మౌనం పాటిస్తున్నప్పటికీ, కాంగ్రెస్‌తో తమ కూటమి కొనసాగుతుందని అఖిలేష్ యాదవ్ మాత్రం స్పష్టంగా ప్రకటించారు.ఉత్తరప్రదేశ్‌లో, కాంగ్రెస్ మరియు ఎస్పీ (సమాజ్‌వాదీ పార్టీ) రెండు సందర్భాలలో కలిసి ఎన్నికల్లో పోటీ చేశాయి. మొదటిసారిగా 2017 అసెంబ్లీ ఎన్నికల సమయంలో, ఎస్పీ మరియు కాంగ్రెస్ ఒక కూటమిగా ఏర్పడి ఎన్నికల బరిలోకి దిగాయి; ఆ తర్వాత, 2024 లోక్‌సభ ఎన్నికలలో, ఈ రెండు పార్టీలు తమ ఎన్నికల అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి మరోసారి చేతులు కలిపాయి. 2017లో, ఎస్పీ 311 స్థానాల్లో పోటీ చేయగా, కాంగ్రెస్ 114 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టింది. ఈ స్థానాల్లో తొమ్మిదింటిలో,

# ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే కల్లాల్లో తడిసి ముద్దయిన వడ్లు

**ఆంక్షలు లేకుండా ప్రతి గింజనూ కొనుగోలు చేయాలి: మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**




**సిద్దిపేట** : సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంతో పాటు గోనపల్లి, ఇబ్రహీంనగర్ గ్రామాల్లోని వడ్ల కొనుగోలు కేంద్రాలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు సందర్శించారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో కన్నీళ్లు పెట్టుకుంటున్న రైతులను కలిసి..అధైర్యపడొద్దని, అండగా ఉండి కొట్లాడతామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం సకాలంలో వడ్లు కొనకపోవడం వల్లే ఆరుగాలం పండించిన పంట తడిసి ముద్దయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ధికారంలో ఉన్న కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు తమ బాధ్యతలను విస్మరించి రైతులను మోసపుచ్చుతూ నాటకాలు ఆడుతున్నాయి. వడ్లు, మక్కలు, సన్ ఫ్లవర్, శనగలు, జొన్నలు కొనమంటే కాంగ్రెస్ నాయకులు కేంద్రం మీద నెపం నెడుతున్నారు.మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉండి కూడా బీజేపీ వాళ్లు వడ్లు కొనాలని ఇక్కడ ధర్నాలు చేస్తున్నారు. డీజిల్, పెట్రోల్ ధరలు పెరిగాయని ఇక్కడ అధికారంలో ఉన్న కాంగ్రెస్ వాళ్లు రోడ్డెక్కుతున్నారు.కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సీఐ లెవీ కోటాను,ఎరువుల కోటాను రాష్ట్రానికి సకాలంలో ఇవ్వకుండా బీజేపీ మోసం చేస్తుంటే, రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ రైతులను గాలికి వదిలేసి ఇద్దరూ కలిసి ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్నారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎరువులకు, వడ్ల కొనుగోళ్లకు ఏనాడూ ఇబ్బంది రాలేదు. ఆనాడు కేసీఆర్ కాళేశ్వరం జలాలతో బంగారం లాంటి పంటలు పండిస్తే.. కొనేవాడు లేక ఆ పంట అమ్ముకోవడం రైతులకు కష్టమైపోయింది.సాధారణంగా రోహిణీ కార్తె నాటికి వడ్ల కొనుగోళ్లు పూర్తవుతాయి. కానీ ఈ ప్రభుత్వం ఆన్ లైన్ ట్యాగింగ్, కొత్త రూల్స్ పేరుతో నెల రోజులు కాలయాపన చేయడం వల్లే నేడు ఈ దుస్థితి దాపరించింది.ప్రభుత్వానికి రైతులు ముఖ్యమా ఇసుక మీద వచ్చే ఆదాయం ముఖ్యమా తేల్చుకోవాలి.

# పింఛన్ దారులకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్



**హైదరాబాద్** : పింఛన్ ల విషయంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. పింఛన్లను నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేయాలని ఆదేశించారు. అలాగే అర్హులకే పింఛన్లు ఇవ్వాలని అన్నారు.ఈ మేరకు గ్రామీణాభివృద్ధి శాఖపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బంది జీతాలు చెల్లించడానికి ప్రభుత్వం నుంచి ప్రతినెలా రూ. 50 కోట్లు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు అని తేడా లేకుండా ప్రభుత్వంలోని అన్ని శాఖల పరిధిలోని ఉద్యోగులకు మొదటి తారీఖునే జీతాలు అందేలా చూడాలని ఈ మేరకు స్పష్టం చేశారు. సిబ్బంది జీతాలు ఒక్కరోజు ఆలస్యమైనా సహించబోమని పేర్కొన్నారు.రాష్ట్రంలోని 50 వేల మంది గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రతి నెలా మొదటి తారీఖునే జీతాలు చెల్లించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐఏఎస్ అధికారులకు ప్రతి నెలా సమయానికి జీతాలు అందినట్లే గ్రామ పంచాయతీ సిబ్బందికి కూడా వేతనాలు అందాలని ఈ మేరకు స్పష్టం చేశారు. సొంత ఆదాయంపై గ్రామ పంచాయతీల స్వతంత్రతను నిర్వీర్యం చేస్తూ గత ప్రభుత్వం తొలగించిన నిబంధనను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 లోని సెక్షన్ 70 3 ప్రతిపాదిత సవరణ ప్రకారం గ్రామ పంచాయతీ సొంత ఆదాయాన్ని ట్రెజరీ ఖాతాలో కాకుండా బ్యాంకు ఖాతాలో జమ చేసే విధంగా సవరణ చేయాలని ఆదేశించారు.అలాగే పెన్షన్ల పంపిణీ విధానంపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..అధికారులకు కీలక ఆదేశాలిచ్చారు. పోస్టల్ శాఖ ద్వారా అందజేస్తున్న ప్రస్తుత పెన్షన్ పంపిణీ విధానాన్ని మార్చి నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని స్పష్టం చేశారు. పెన్షన్లు అర్హులకు మాత్రమే అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ఓటర్ గుర్తింపు కార్డు, ఆధార్, సర్వే డేటా ఆధారంగా పెన్షన్లను క్రమబద్ధీకరించాలని సూచించారు. కొత్త పెన్షన్ల మంజూరు విషయంలో ఒంటరి మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

# కాంగ్రెస్‌పై సాధారణ పోరాటలు పనిచేయవు



**హైదరాబాద్ :** కురావడానికి సాధారణ నిరసనలు సరిపోవని, ఉధృతమైన క్షేత్రస్థాయి పోరాటాలకు సిద్ధం కావాలని బీఆర్ఎస్ నేత, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన టీబీజీకేఎస్ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవలం అంతర్గత సమావేశాలు, ప్రెస్ మీట్లు, సోషల్ మీడియా ప్రచారాలకే పరిమితం కాకుండా, ఇకపై ప్రత్యక్ష పోరాటాల ద్వారా కార్మికుల్లో నమ్మకాన్ని పెంపొందించాలని స్పష్టం చేశారు.కార్మిక వర్గ ప్రయోజనాల కోసం మందమర్రి ఏరియాలోని జీఎం ఆఫీసు వద్ద, హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలను ప్లాన్ చేయాలని, అవసరమైతే రైల్ రోకోల వంటి తీవ్రమైన ఆందోళనలు చేపట్టాలని సుమన్ సూచించారు. ప్రజాసమస్యలపై గట్టిగా నిలబడి పోరాడే క్రమంలో కేసులు ఎదురైనా, జైలుకు వెళ్లాల్సి వచ్చినా వెనకడుగు వేయవద్దని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ పాలన మూడేళ్లకు చేరుకుంటున్న తరుణంలో, గట్టిగా ఒత్తిడి తెస్తేనే కార్మిక వర్గం తమ వైపు నిలుస్తుందని పేర్కొన్నారు. ఇటువంటి నిరంతర పోరాటాల ద్వారానే అధికార కాంగ్రెస్, బీజేపీల కంటే బీఆర్ఎస్ మాత్రమే తమ పక్షాన నిలుస్తుందనే భావన కార్మికుల్లో బలపడుతుందని ఆయన విశ్లేషించారు.ఇదే క్రమంలో క్షేత్రస్థాయిలో పార్టీ పిలుపునిస్తున్న ధర్నాలకు ప్రజల నుంచి వస్తున్న స్పందనపై సుమన్ సమీక్షించారు. వడ్ల కొనుగోలు సమస్యలపై జాతీయ రహదారులను దిగ్బంధిస్తే రైతుల భాగస్వామ్యం ఆశించిన స్థాయిలో ఉండటం లేదని అభిప్రాయపడ్డారు. భీమారం, కిష్టంపేట ప్రాంతాల్లో జరిగిన హైవే రాస్తారోకోలలో స్థానిక రైతుల కంటే బీఆర్ఎస్ కార్యకర్తలే అధిక సంఖ్యలో హాజరయ్యారని వాస్తవ పరిస్థితిని వివరించారు. ప్రజలను ప్రత్యక్షంగా ఉద్యమాల్లోకి తీసుకురావడానికి నిరసనల శైలిని మార్చాల్సిన అవసరం ఉందన్నారు.ఈ ప్రసంగాన్ని బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేసింది. అయితే సుమన్ చేసిన కొన్ని ఘాటు వ్యాఖ్యల తీవ్రతను గుర్తించిన సాంకేతిక బృందం ఆ భాగాన్ని లైవ్ ఫీడ్ నుండి తొలగించినప్పటికీ, అప్పటికే ఆ ప్రసంగ పాఠం సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చనీయాంశమైంది.మరోవైపు, కోల్ బెల్ట్ ఏరియాలో కేసీఆర్ హయాంలో కారుణ్యం కింద 16 వేల ఉద్యోగాలు ఇచ్చామని, పెండింగ్ సమస్యలను పరిష్కరించామని సుమన్ గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో యువతను, మహిళలను పెద్ద ఎత్తున సంఘంలో భాగస్వాములను చేయాలని, ప్రత్యేక యాప్ ద్వారా డిజిటల్ మెంబర్‌షిప్ నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల వైఫల్యాలను వాల్ రైటింగ్‌లు, పోస్టర్ల ద్వారా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని టీబీజీకేఎస్ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

### నాంపల్లి పోలీస్ స్టేషన్లో బాల్క సుమన్‌పై కేసు నమోదు

బాల్క సుమన్ పై నాంపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. సింగరేణి ఆస్తులను తగలబెట్టి కూల్చివేయాలని, మిలిటెంట్ యాక్టివిటీ చేపట్టాలని పిలుపునిచ్చిన బాల్క సుమన్ వ్యాఖ్యలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు మోత రోహిత్ బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ పై అబిడ్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన రెచ్చగొట్టే, హింసను ప్రేరేపించే వ్యాఖ్యలపై ఫిర్యాదులలు అందుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలు తగలబెట్టాలని, రైల్వే లైన్లు అడ్డుకోవాలని, హింసాత్మక చర్యలకు పాల్పడాలని ప్రజలను ప్రేరేపించే విధంగా చేసిన వ్యాఖ్యలు అత్యంత ప్రమాదకరం అన్నారు. ఇలాంటి బాధ్యతారహిత వ్యాఖ్యలు రాష్ట్రంలో శాంతిభద్రతలకు

## మహిళా రోగికి చైనా నుంచి రిమోట్ రోబో సర్జరీ

**హైదరాబాద్** : చైనాలో ఉన్న వైద్యుడు హైదరాబాద్లోని మహిళ(57) మూత్రనాళానికి తొలిసారి రోబో సహాయంతో శస్త్రచికిత్స చేశారు. దాదాపు 3,900 కి.మీ. (వైమానిక) దూరంలో ఉన్నా... అధునాతన సాంకేతికత సాయంతో చేసిన ఈ రోబోటిక్ సర్జరీ వైద్యరంగంలో కొత్తదారులకు తలుపులు తెరిచింది. సంబంధిత వివరాలను హైదరాబాద్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ, యూరాలజీ(ఏఐఎన్ఐయూ) బంజారాహిల్స్ ఎండీ, చీఫ్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ మల్లికార్జున, సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ సయ్యద్ ఎండీ గౌస్ వెల్లడించారు. హైదరాబాద్కు చెందిన మహిళకు మూత్రనాళం ఇరుకుగా మారడంతో మూత్ర విసర్జనలో తరచూ ఇబ్బంది పడుతున్నారు. గతంలో స్టెంటింగ్ ద్వారా తాత్కాలిక ఉపశమనం కల్పించినా, సమస్య పునరావృతమైంది. పరీక్షలు నిర్వహించిన వైద్య బృందం... సాధారణ మూత్ర ప్రవాహాన్ని పునరుద్ధరించడానికి యాంటీ రిఫ్లక్స్ యూరెటరిక్ ఇంప్లాంటేషన్ చేయాలని నిర్ణయించింది. రోబోటిక్ టెలిసర్జరీపై జరిగిన ఓ కాన్ఫరెన్స్ కోసం చైనాలోని వూహాన్ నగరానికి వెళ్లిన ఏఐఎన్ఐయూ వైద్యుడు డాక్టర్ సయ్యద్ ఎండీ గౌస్... అక్కడి నుంచే హైదరాబాద్లో ఉన్న తమ రోగికి రోబో సాయంతో సర్జరీ చేసేందుకు సిద్ధమయ్యారు. “5జీతో అనుసంధానమైన రోబోటిక్ సాంకేతికతను ఉపయోగించి 100 మిల్లీ సెకన్ల కంటే తక్కువ లాటెన్సీ (అక్కడి నుంచి ఇక్కడికి సిగ్నల్స్ చేరే సమయం)తో ఈ నెల 18న సర్జరీని రియల్టైంలో పూర్తిచేశాం. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశాం. రోగి సమ్మతితోపాటు ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు తీసుకున్నాం. తర్వాత వూహాన్లోని టోంగ్జి ఆసుపత్రిలో ఒక వైద్య బృందాన్ని, హైదరాబాద్లోని ఏఐఎనీ? ఆసుపత్రిలో మరో నిపుణుల బృందాన్ని సిద్ధంగా ఉంచాం. ఏదైనా సాంకేతిక లోపం తలెత్తితే రోగికి ఎలాంటి ఇబ్బంది లేకుండా తక్షణమే హైదరాబాద్లోని వైద్యులు సర్జరీ పూర్తి చేసేలా ఏర్పాట్లు చేశాం. తొలుత హైదరాబాద్లోని రోగి దగ్గర రోబో చేతులు, హెచ్ఏ 3డీ కెమెరాలు అమర్చాం. వూహాన్ ఆసుపత్రిలో రోబో కన్సోల్ నుంచి రియల్ టైమ్-3డీ ఇమేజ్లు చూస్తూ రోబో చేతులను నియంత్రిస్తూ 90 నిమిషాల్లోనే సర్జరీని విజయవంతంగా పూర్తి చేశాం” అని డాక్టర్ గౌస్ వివరించారు. నిపుణుల కొరతను ఎదుర్కొంటున్న చిన్న పట్టణాల్లోని రోగులకు ఇలాంటి రిమోట్ కంట్రోల్ రోబో సర్జరీలు ఎంతో మేలు చేస్తాయని ఏఐఎనీ? ఎండీ డాక్టర్ మల్లికార్జున తెలిపారు.

## కొండాపూర్ ఆర్టీయే కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు

**రంగారెడ్డి** : కొండాపుర్ ఆర్టీఏ కార్యాలయం లో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇద్దరు డిఎస్పీ లు నలుగురు ఇన్స్పెక్టర్ ల ఆధ్వర్యంలో సోదాలు జరిగాయి. పెండింగ్ ఫైల్స్, వాహనాల రిజిస్ట్రేషన్స్ జరుగుతున్న తీరు, పై అధికారుల విచారణ జరిగింది. విధుల్లో వున్నా అధికారులను, ఫైల్స్ ను ఏసీబీ అధికారులు పరిశీలించారు. ఆర్టీఏ ఏజెంట్స్, డ్రైవింగ్స్ స్కూల్ నిర్వాహకులను విచారించారు. ఎజెంట్స్ ద్వారా డ్రైవింగ్ లైసెన్స్,ఇతర రిజిస్ట్రేషన్స్ అక్రమంగా నడుస్తున్నాయనే సమాచారంతో తనికీలు నిర్వహించారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న డాగ్ స్క్వాడ్ ట్రాకర్‌ను “లైకా”ను పరిశీలించిన జిల్లా ఎస్పీసునిత రెడ్డి,

**వనపర్తి** : హైదరాబాద్ పోలీసు వెటర్నరీ ఆసుపత్రిలో ఐదు రోజులపాటు చికిత్స× లైకా ఆరోగ్య పరిస్థితిని సమీక్షించిన జిల్లా ఎన్నో మర్డర్, దొంగతనం కేసుల విచారణలో కీలక పాత్ర పోషించిన ట్రాకర్×వనపర్తి జిల్లా పోలీసు శాఖలో డాగ్ స్క్వాడ్ విభాగానికి చెందిన ట్రాకర్ “లైకా” గత పదేళ్లుగా జిల్లాలో జరిగిన ఎన్నో మర్డర్, దొంగతనం మరియు ఇతర క్లిష్ట కేసుల విచారణలో కీలక పాత్ర పోషించి పోలీసుశాఖకు విశేష సేవలు అందించిందని జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్.తెలిపారు.డాగ్ స్క్వాడ్ విభాగానికి చెందిన ట్రాకర్ “లైకా” అనారోగ్యానికి గురైనందున ఎస్పీ ఆదేశాల మేరకు హైదరాబాద్ మోయినాబాద్‌లోని పోలీసు వెటర్నరీ ఆసుపత్రిలో ఐదు రోజులపాటు ప్రత్యేక చికిత్స అందించారు. చికిత్స అనంతరం బుధవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో లైకా ఆరోగ్య పరిస్థితిని ఎస్పీ స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా డాగ్ హ్యాండ్లర్‌కు లైకాను మరింత జాగ్రత్తగా చూసుకోవాలని, సమయానికి ఆహారం, మందులు అందించాలని సూచించారు. పోలీసు శాఖలో సేవలందిస్తున్న జంతువులు కూడా శాఖకు అమూల్యమైన భాగస్వాములేనని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. పోలీసుశాఖలో డాగ్ స్క్వాడ్ విభాగం నిశ్శబ్ద యోధుల్లా పనిచేస్తూ ఎన్నో క్లిష్ట కేసుల ఛేదనలో కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా ట్రాకర్ డాగ్ “లైకా” తమ అద్భుతమైన ఘ్రాణశక్తితో నేరస్థులను గుర్తించడం, ఆధారాలను కనుగొనడం, కేసులను త్వరితగతిన పరిష్కరించడంలో పోలీసులకు అపూర్వ సహకారం అందించిందని ‘లైకా’ గత పదేళ్లుగా వనపర్తి జిల్లా పోలీసు శాఖకు అత్యంత నిబద్ధతతో సేవలందించింది. ఎన్నో మర్డర్, దొంగతనం కేసుల విచారణలో కీలక ఆధారాలను గుర్తించి నేరస్థులను పట్టుకోవడంలో తన ప్రత్యేక ప్రతిభను చాటుకుంది. ఒక పోలీసు సిబ్బంది ఎంత అంకితభావంతో పని చేస్తారో, అంతే విధంగా లైకా కూడా శాఖ పట్ల విశ్వాసంతో సేవలందించింది. పోలీసు శాఖలో సేవలందిస్తున్న “లైకా” ఆరోగ్యం, సంక్షేమం పట్ల కూడా మేము పోలీసులతో సమాన బాధ్యతతో వ్యవహరిస్తాము. లైకా త్వరగా పూర్తిస్థాయిలో కోలుకుని ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి అదనపు ఎస్పీ, రాజేష్ మీనా, డిసిఆర్బి డిఎస్పీ, బాలాజీ నాయక్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్ లు ఉన్నారు

## బొమ్మకల్ ఐకేపీ కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కమార్

**కరీంనగర్** నెల రోజులుగా మొత్తుకుంటున్నా వడ్లు కొనకుండా రైతులను అరిగోస పెడుతున్నారుసీఎం,మంత్రులు, అధికారుల మధ్య సమన్వయమే లేదుతలో మాట చెబుతూ కాలం వెళ్లబుచ్చుతున్నారు.తడిసిన ధాన్యం పేరుతో పెద్ద ఎత్తున కోత విధిస్తూ రైతులను దోచుకుంటున్నారుతెలంగాణ వ్యవసాయం చేయాలంటేనే రైతులు భయపడే దుస్థితిపంట నష్టపోతే పరిహారమిచ్చే దిక్కు లేదు,పండించిన వడ్లను కొనకపోతే రైతులకు ఇంకేం మేలు చేస్తారు,నెలాఖరు వరకు వడ్ల కొనుగోలు ప్రక్రియను పూర్తి చేస్తే దేనికైనా సిద్దంవడ్ల పైసలన్నీ కేంద్రమే ఇస్తుంటే కొనుగోలు చేయడానికి మీకేం ఇబ్బందిఅసలు వడ్లను కొంటారా లేదా?చేతగాకపోతే అదే విషయాన్ని కేంద్రానికి సీఎం లేఖ రాయాలి.బాల్క సుమన్ విధ్వంసకర వ్యాఖ్యలు దుర్మార్గంవిధ్వంసంతో సాధించేదేమీ లేదువిధ్వంసంతో డబ్బులు వసూలు చేయాలన్నదే బీఆర్ఎస్ ధ్యేయం.బీఆర్ఎస్ ను ప్రజలు పట్టించుకోవడం లేదనడానికి నిదర్శనం బాల్క సుమన్ వ్యాఖ్యలే,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్:కరీంనగర్ మేయర్, డిప్యూటీ మేయర్ లతో కలిసి బొమ్మకల్ లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర మంత్రి.రైతులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్న బండి సంజయ్.తడిసిన వడ్లను చూపిస్తే వాపోయిన రైతులు

## తంటి కొండ లో ఎర్రమట్టి దందా

**పట్టించుకోని రెవెన్యూ శాఖ అధికారులు**

**లారీలతో మట్టి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నా వ్యాపారస్తులు**

**అక్రమ మట్టి తొలకలు పై పలు విమర్శలను**

**గోకవరం :** మండలంలో అక్రమ మట్టి వ్యాపారం రోజురోజుకీ పెరుగుపోతుంది. తూత్ మంత్రంగా అనుమతులు తీసుకొని కొందరు రాజకీయ నాయకులు పేరు చెప్పి బహిరంగనే మట్టి అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా లారీలతో ఎర్ర మట్టి తరలిస్తున్నారు. ఒకటి రెండు కాదు సుమారు రోజుకే 30 నుండి 50 లారీలు మట్టి వేరే ప్రాంతాలకి అక్రమంగా వెళ్ళిపోతుంది . ఇంత అక్రమంగా మట్టి వ్యాపారం జరుగుతున్న సంబంధించిన రెవిన్యూ శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని పలు విమర్శలు వస్తున్నాయి. అధికారులు తాను పని తాను చేసుకుంటూ పోదామంటే రాజకీయ నాయకులు ఒత్తిడిలు వస్తున్నట్లు ప్రసారాలు జోరుగా కొనసాగుతున్నాయి.కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అక్రమంగా మట్టి

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల రక్తాన్ని పిలుస్తుంది

## ఎన్నికలు వస్తే రేవంత్ రెడ్డికి డిపాజిట్ గవల్లంతవ్వడం ఖాయశీ.

## కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలకు కేసీఆర్ ను విమర్శించే నైతిక హక్కు లేదు.

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట**

జిల్లా గజ్వేల్ నియోజకవర్గం గజ్వేల్ పట్టణంలో వడ్ల కొనుగోళ్లపై ప్రభుత్వ మొండి వైఖరి కి నిరసనగా గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రైతన్నలతో కలిసి రైతు దీక్షతో పాటు వంటావార్పు కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి రైతులు ఆరుగాలం శ్రమించి తమ పంటలను కొనమని ప్రభుత్వాన్ని అధికారులను వేడుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం పంటలను కొనడం లేదని రైతులు కన్నీరు కారుస్తుంటే కాంగ్రెస్ మంత్రులు ఎమ్మెల్యేలు నాయకులు మాత్రం దోచుకోవడానికి కలెక్టర్ ఆఫీసులు ఎమ్మార్వో ఆఫీస్ లో చుట్టూ పోలీస్ స్టేషన్లో చుట్టూ తిరిగి పైరవీలు అవినీతి అక్రమాలు భూకబ్జాలు చేసి పాలనను గాడికి వదిలేసి రైతులను ముంచుతున్నారని మండిపడ్డారు.

**కాంగ్రెస్ ముఖ్యమంత్రి మంత్రులకు రైతులు యొక్క గోస పట్టదు అన్నారు.**

గజ్వేల్ నియోజకవర్గం లో ఇప్పటికి 30శాతం వడ్లను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కొనలేదు అని ఇంకా 70 శాతం వడ్లు ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాలలో ఉన్నాయని వెంటనే ఆ వడ్లను కొనుగోలు చేసి రైస్ మిల్లర్లకు పంపించి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. దొంగే దొంగ అన్నట్టుగా వడ్లను కొనుగోలు చేయమంటే కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారని మండిపడ్డారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సింగల్ డిపాజిట్ కూడా రాదని అన్నారు.రేవంత్ రెడ్డి డిపాజిట్ కూడా గవల్లంతవ్వడం ఖాయమన్నారు. రైతుల పంటలు కొనుగోలు చేయకపోతే కాంగ్రెస్ పార్టీ పగటి దొంగలను గ్రామాల తిరుగనీయకుండా రైతులు అడ్డుకోవాలని రైతులకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.వడ్లను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి గారి ఆధ్వర్యంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో , మరియు రైతన్నలతో కలిసి రైతు దీక్ష కార్యక్రమం చేపట్టిన గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి రైతు దీక్ష అనంతరం తడిసిన వరి ధాన్యం ను, మరియు ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న వరి ధాన్యం ను వెంటనే కొనుగోలు చేయాలని గజ్వేల్ ఆర్ డి ఓ గారికి రైతుల పక్షాన వినతి పత్రం అందించారు. 45 డిగ్రీల ఎర్రటి ఎండలో రైతులు వడ్లను కొనుగోలు కేంద్రాలకు తరలించి నిలగడుస్తున్న ఒక్కో కొనుగోలు కేంద్రంలో ఒకటి రెండు లారీల కంటే వరి ధాన్యం కొనుగోలు చేయలేదని, రైస్ మిల్లర్లకు పంపలేదని అన్నారు దాదాపు గజ్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా 120 కి పైగా వడ్ల కొనుగోలు కేంద్రాలలో ఒక్కో వడ్ల కొనుగోలు కేంద్రంలో దాదాపు 40 లారీల నుండి 50 లారీల వరకు వరి ధాన్యం ఉందన్నారు వెంటనే రాబోయే నాలుగైదు రోజులలో ఆంక్షలు లేకుండా, మ్యాచార్ లేకుండా, తరుగు తీయకుండా , నిన్నటి వర్షాలకు తడిసిన వారి ధాన్యాన్ని కూడా చివరి గింజ వరకు వెంటనే వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైస్ మిల్లులకు పంపించాలని వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు, అంతేకాకుండా రైతులకు గన్ని బ్యాగులను ట్రక్కులను అందుబాటులోకి ఉంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాజీవ్ రహదారులను గ్రామ గ్రామాన వేలాది మంది రైతులతో కలిసి దిగ్బందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు.గతంలోని కేసీఆర్ ప్రభుత్వం రైతులకు వెన్నెముకగా నిలిచిందన్నారు, రైతులు పండించిన పంటలను సకాలంలో కొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గన్ని బ్యాగులను అందుబాటులో ఉంచి లారీలను ట్రాక్టర్లను అందుబాటులో ఉంచి వర్షాకాలం రాకముందే రైతుల పంటలను రైస్ మిల్లర్లకు తరలించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసిన ఘనత గతంలోని కేసీఆర్ ప్రభుత్వానిది అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి దీక్షలు ధర్నాలు కొత్తవి కావు అన్నారు. నీళ్ల కోసం కేసీఆర్ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు.ఎడారిగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అనేక



ప్రాజెక్టుల నిర్మాణంతో పాడి పంటలతో సస్యశ్యామలం చేసిన ఘనత కెసిఆర్ ది అన్నారు. కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలకు కేసీఆర్ విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. గత కేసిఆర్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం భారతదేశనికి అన్నం పెట్టే అన్నపూర్ణగా మారిందన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వ దరిద్రాన్ని ఇంకా రెండేళ్లు భరించాలని ఎద్దేవా చేశారు. రైతుల కళ్ళల్లోకి బిఆర్ఎస్ పార్టీ నాయకులు వడ్ల కొనుగోలు చేయమని తిరుగుతా ఉంటే కాంగ్రెస్ దద్దమ్మ నాయకులు మాత్రం పైరవీలు చేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. వెంటనే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కళ్ళు తెరిచి తడిసిన ధాన్యం తో పాటు ఐకెపి సెంటర్లో ఉన్న వరి ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున రాజీవ్ రహదారుల దిగ్భంధంతో రైతుల పక్షాన ఉద్యమిస్తామని మండిపడ్డారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జగదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో ఏయస్ఐ కి ఘన వీడ్కోలు



**ఏయస్ ఐ నుండి యస్ ఐ గా పదోన్నతి పొందిన బివిఆర్ రెడ్డికి సత్కారం**

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**

జగదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఏయస్ఐ హోదా నుండి ఎస్ ఐ గా పదోన్నతి పొందిన శ్రీ బీవీఆర్ రెడ్డి కి గజ్వేల్ పోలీస్ స్టేషన్‌కు పోస్టింగ్ రావడంతో, జగదేవ పూర్ పోలీస్ స్టేషన్ నుండి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జగదేవపూర్ ఎస్సై కృష్ణారెడ్డి పోలీస్ సిబ్బంది శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీవీఆర్ రెడ్డి మాట్లాడుతూ, జగదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో చేసిన సేవ తన ఉద్యోగ జీవితంలో ఎంతో ప్రత్యేకమైందని పేర్కొన్నారు. ఇక్కడ విధులు నిర్వహించిన సమయంలో సహచర సిబ్బందితో ఏర్పడిన అనుబంధం, ప్రజల సహకారం ఎప్పటికీ మరువలేనివని భావోద్వేగంగా గుర్తుచేసుకున్నారు. అలాగే జగదేవపూర్ ఎస్సైకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, బీవీఆర్ రెడ్డి సేవలు శాఖకు అమూల్యమని, క్రమశిక్షణతో విధులు నిర్వహించిన ఆయనలాంటి అధికారి లోటును మరొకరు భర్తీ చేయడం కష్టమని కొనియాడారు. ఉద్యోగ జీవితంలో బదిలీలు సహజమని, కొత్త బాధ్యతల్లో కూడా ఆయన మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఏయస్ ఐ సుభాష్, హెడ్ కానిస్టేబుళ్లు జనార్ధన్, ఖాజా తదితర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు వెంటనే అర్హులకు పంపిణీ చేయాలి

**కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలతో ప్రజలకు ఇబ్బంది..**

**పేదల పట్ల గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్, జిల్లా ఇన్చార్జి మంత్రిల నిర్లక్ష్యం విడాలి..**

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**

గజ్వేల్ నియోజకవర్గం వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 1100 పైగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను వెంటనే అర్హులకు పంపిణీ చేయాలంటూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గజ్వేల్ ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ధర్నా కార్యక్రమంలో గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, గజ్వేల్ రూరల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ లు మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలతో ప్రజలను ఆందోళనలకు గురి చేస్తున్నారని ఆరోపించారు గజ్వేల్ డివిజన్ పరిధిలో 1100 కు పైగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చేక్కులు పెండింగ్లో ఉన్నాయి అని వాటిని వెంటనే అర్హులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు లబ్ధిదారులు నెలలుగా ఎదురు చూస్తున్నారు చెక్కులు మాత్రం ఆర్డీవో కార్యాలయంలోనే మూలుగుతున్నాయి కార్యాలయాల చుట్టూ లబ్ధిదారులు తిరుగుతున్న వారిని పట్టించుకునే నాధుడు కరువయ్యారు గజ్వేల్ ఎమ్మెల్యేగా కేసీఆర్ గెలిపించి అసెంబ్లీకి పంపితే గెలిపించిన ప్రజల మీదనే కక్ష సాధింపు చేస్తున్నారు గెలిపించి మూడు సంవత్సరాలు గడుస్తున్నా గజ్వేల్ ప్రజల ముఖం చూసిన పాపాన పోలేదు కేసీఆర్ సీఎంగా ఉండి ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేనే చెక్కులు పంపిణీ చేయాలని జీవో ఇచ్చిన కేసీఆర్ ఫామ్ హౌస్ మత్తులో గజ్వేల్ ను పడి మర్చిపోయాడు కాంగ్రెస్ ప్రభుత్వం నుండి జిల్లా ఇన్చార్జి మంత్రిగా ఉన్న గడ్డం వివేక్ గారు పేదల పట్ల నిర్లక్ష్యం వీడి గజ్వేల్లో పెండింగ్లో ఉన్న చెక్కులను అర్హులకు అందేలా ముద్దు నిద్ర విడాలి కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒకే నానానికి చెందిన బొమ్మ బొరుసుల ప్రజా సమస్యలు గాలికి వదిలేసారు లేదంటే గౌరవ మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు గారు చెక్కులను పంపిణీ చేసే విధంగా అధికారులు ఏర్పాటు చేయాలి లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులను కలుపుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తాం జిల్లా ఇన్చార్జి మంత్రి పర్యటన అడ్డుకొని పోరాటం ఉదృతం చేస్తామని తెలియ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కూడిక్యాల రాములు, బిజెపి కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్, మర్కుక్, కుక్కునూరు పల్లి, వర్గల్ మండలాల బిజెపి అధ్యక్షులు సాయి రెడ్డి రామిరెడ్డి, అనుముల సంపత్ రెడ్డి, బొల్లిపల్లి తిరుపతిరెడ్డి, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకట్ రెడ్డి, జిల్లా నాయకులు ఎల్కటి సురేష్, అలేటి సుమతి, మాజీ కౌన్సిలర్ రొట్టెల రామదాస్, గజ్వేల్ పట్టణ, గజ్వేల్, మర్కుక్ మండల మండల ప్రధాన కార్యదర్శులు నాయిని సందీప్ కుమార్, నరసింహ ముదిరాజ్, బార్ అరవింద్, ఇప్ప స్వామి, మహేందర్, బిజెపి నాయకులు నాగు ముదిరాజ్, భాస్కర్ రెడ్డి, మార్కంటి ఏగొండ, మంద వెంకట్, సల్ల శ్రీనివాస్, పిట్ల శ్రీనివాస్, ఎన్నెల్లి స్వామి, పవన్ కుమార్, హరికుమార్, తలారి రాజు, దయాకర్ రెడ్డి, కుర్ర స్వామి, మంగళంపల్లి సత్యనారాయణ, మహేష్ చారి, రాజేశ్వర్ చారి, కొమ్ము చంద్రశేఖర్, మానుక ప్రవీణ్ గౌడ్, శ్రీనివాస్, గాండ్ల భాను, అఖిల్, రెడ్డమైనా శ్రీనివాస్, బోనగిరి చందు, బాలచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ ఉద్యోగుల రిటైర్మెంట్ అనంతరం ఈ హెచ్ ఎస్ వర్తించాలి

**టీఎస్ సిపిఎస్ ఈ యు జిల్లా అధ్యక్షులు కె యం. చంద్రకాంత్**

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ఎస్)లో సిపిఎస్ ఉద్యోగులకు రిటైర్మెంట్ అనంతరం వైద్య భద్రత లేకపోవడం పట్ల ఉద్యోగుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో టీఎస్సిపిఎస్ఈయు రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు కె.ఎం చంద్రకాంత్ నేతృత్వంలో గండీడ్ మండల తహశీల్దార్ మల్లికార్జున్ రావుకు సిపిఎస్ ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల జీతాల నుంచి ప్రతి నెలా ఈహెచ్ఎస్ పేరుతో కోతలు విధిస్తున్నప్పటికీ, పదవీ విరమణ అనంతరం అదే ఉద్యోగులకు వైద్య సదుపాయం కల్పించకపోవడం సరైంది కాదన్నారు. రిటైర్మెంట్ తర్వాత కూడా ఈహెచ్ఎస్ వర్తింపజేయాలని, లేదంటే ఉద్యోగుల జీతాల నుంచి కోతపెడుతున్న 1.5 శాతం మ్యాచింగ్ కంట్రిబ్యూషన్ మొత్తాన్ని ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల లిఖితపూర్వక అంగీకారం లేకుండా జీతాల్లో కోతలు విధించడం అన్యాయమని పేర్కొంటూ, ప్రభుత్వం వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం కొనసాగితే దశలవారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ గడ్డం వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్యతో పాటు పలువురు సిపిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ



**మైనార్టీ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ (ఈద్–ఉల్–అదా) పండుగ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల ముస్లిం, మైనార్టీ సోదర సోదరీమణులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నేడు జరుపుకోనున్న బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఈ సందర్భంగా మాట్లాడుతూ, బక్రీద్ పండుగ త్యాగం, సహనం, జాలి, దయ, సేవా గుణాలను ప్రతిబింబిస్తుంది. ఈ పవిత్ర పండుగను నియోజకవర్గంలోని అన్ని మండలాల ముస్లిం, మైనార్టీ సోదరులతో పాటు కుల, మతాలకు అతీతంగా ప్రజలంతా సోదరాభావంతో, ఐక్యంగా జరుపుకోవాలి అని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో త్యాగం, సహనం, ప్రేమ, దయాగుణాలను అలవర్చుకోవాలి. ఈద్గాలు, మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించుకొని, బక్రీద్ పండుగను సంబురంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి" అని ఆయన కోరారు. ఈద్–ఉల్–అదా పండుగ ప్రతి కుటుంబంలో సుఖ సంతోషాలు, శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని, అల్లా దీవెనలు అందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నియోజకవర్గ ప్రజలందరికీ, ముఖ్యంగా ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి .

## పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫామ్ శానిటైజర్ పంపిణీ.

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్,:**

పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫామ్ సర్పంచ్ టి మణికమ్మ అందజేశారు. మండలంలోని, గాధిర్యాల్ గ్రామంలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గ్రామ పంచాయతీ నిధులతో.గ్రామ సర్పంచ్ టి మణికమ్మ,ఉపసర్పంచ్ ఈ హన్మంత్ గౌడ్ యూనిఫామ్ శానిటైజర్,అందజేశారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ మాట్లాడుతూ..గ్రామంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలుగ్రామానికి ఎంతో అవసరం.మీ సేవలు గ్రామానికి అందించి.గ్రామంలో ఉన్న ప్రజలు రోగాల బారిన పడకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా క్రమశిక్షణతో. పనిచేయాలి అని అన్నారు.కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి హాజీ వార్డు మెంబర్ తలారి భాగ్యలక్ష్మి గౌరమొల పాండు,శంకర్,గుప అనంతయ్య,సందుళ మల్కయ్య, పారిశుద్ధ్య కార్మికులు,వార్డ్ మెంబర్స్ పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్ విద్యాసాగర్ రెడ్డి

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:**

మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని వరి కొనుగోలు కేంద్రంతో పాటు గాదిర్యాల్ గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని మండల తహసీల్దార్ విద్యాసాగర్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ, తూకాలు, రవాణా ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులు తీసుకొచ్చిన వరి ధాన్యాన్ని ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరితగతిన తూకం వేసి లారీలకు లోడ్ చేయాలని సంబంధిత నిర్వాహకులకు సూచించారు. వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు ఏర్పాటు చేసి వడ్లు నానకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన తహసీల్దార్, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందిస్తామని తెలిపారు. ధాన్యం అమ్మకాల విషయంలో సమస్యలు ఎదురైతే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నిర్మల, సీసీ కిష్టయ్య, జిపిఓ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు

## సిపిఎస్ ఉద్యోగుల రిటైర్మెంట్ అనంతరం ఈ హెచ్ ఎస్ వర్తించాలి

**టీఎస్ సిపిఎస్ ఈ యు జిల్లా అధ్యక్షులు కె యం. చంద్రకాంత్**

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ఎస్)లో సిపిఎస్ ఉద్యోగులకు రిటైర్మెంట్ అనంతరం వైద్య భద్రత లేకపోవడం పట్ల ఉద్యోగుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో టీఎస్సిపిఎస్ఈయు రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు కె.ఎం చంద్రకాంత్ నేతృత్వంలో గండీడ్ మండల తహశీల్దార్ మల్లికార్జున్ రావుకు సిపిఎస్ ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల జీతాల నుంచి ప్రతి నెలా ఈహెచ్ఎస్ పేరుతో కోతలు విధిస్తున్నప్పటికీ, పదవీ విరమణ అనంతరం అదే ఉద్యోగులకు వైద్య సదుపాయం కల్పించకపోవడం సరైంది కాదన్నారు. రిటైర్మెంట్ తర్వాత కూడా ఈహెచ్ఎస్ వర్తింపజేయాలని, లేదంటే ఉద్యోగుల జీతాల నుంచి కోతపెడుతున్న 1.5 శాతం మ్యాచింగ్ కంట్రిబ్యూషన్ మొత్తాన్ని ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల లిఖితపూర్వక అంగీకారం లేకుండా జీతాల్లో కోతలు విధించడం అన్యాయమని పేర్కొంటూ, ప్రభుత్వం వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం కొనసాగితే దశలవారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ గడ్డం వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్యతో పాటు పలువురు సిపిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సిపిఎస్ ఉద్యోగుల రిటైర్మెంట్ అనంతరం కూడా ఈ హెచ్ ఎస్ వర్తింపచేయాలి.

**టీఎస్ సిపిఎస్ ఈ యు మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు కె యం. చంద్రకాంత్.**

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:**

ప్రభుత్వం ఉద్యోగులకు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశబెట్టబోతున్న ఈ హెచ్ ఎస్ పథకం లో సిపిఎస్ ఉద్యోగులకు తీరని అన్యాయం జరుగుతుంది. దీనిని గ్రహించిన టీఎస్ సిపిఎస్ ఈ యు రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు కె యం. చంద్రకాంత్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో మా డిమాండ్స్ పరిష్కరించి సిపిఎస్ ఉద్యోగులకు రిటైర్మెంట్ తర్వాత కూడా ఈ హెచ్ ఎస్ వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సి.పి.ఎస్ ఉద్యోగుల జీతాల నుండి ఈ.హెచ్.ఎస్ (ఈ హెచ్ ఎస్) కోసం చేస్తున్న కోతలపై ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలలో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఈ నేపథ్యంలో, తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు మరియు పరిష్కరించుకునేందుకు సి.పి.ఎస్ ఉద్యోగులు ఐక్యంగా ముందుకొస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చంద్ర కాంత్ మాట్లాడుతూ మా ప్రధాన డిమాండ్లు ఇవే: ఈ హెచ్ ఎస్ సదుపాయం: ప్రస్తుతం సి.పి.ఎస్ ఉద్యోగులకు రిటైర్మెంట్ తర్వాత ఈ.హెచ్.ఎస్ సదుపాయం కల్పించడం లేదు. రిటైర్మెంట్ తర్వాత కూడా ఈ.హెచ్.ఎస్ వర్తింపజేయాలి. 1.5% మ్యాచింగ్ గ్రాంట్: ఒకవేళ రిటైర్మెంట్ తర్వాత ఈ.హెచ్.ఎస్ సౌకర్యం కల్పించలేని పక్షంలో, ప్రభుత్వం అందించే 1.5% మ్యాచింగ్ కంట్రిబ్యూషన్ మొత్తాన్ని నేరుగా మా జీతంలో లేదా ఖాతాలో జమ చేయాలి. ఉద్యోగుల సమ్మతి ముఖ్యం: మా జీతం – మా కష్టార్జితం. ఉద్యోగుల స్పష్టమైన సమ్మతి (డబుల్ ఆర్ఐటిటి ఈఎన్) (సిఓ ఎన్ ఎస్ఈఎన్టీ) టి లేకుండా ఏ విధమైన కోతలు చేసే అధికారం ఎవరికీ లేదు. మా అనుమతి లేకుండా చేస్తున్న కోతలను వెంటనే నిలిపివేయాలి. ?మా జీతం మా కష్టార్జితమని, దాన్ని బలవంతంగా కట్ చేసుకునే హక్కు ఎవ్వరికీ లేదని మేము స్పష్టం చేస్తున్నాము. ఈ విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని మేము కోరుతున్నాము. లేనిపక్షంలో, ఉద్యోగులందరితో కలిసి యూనియన్ ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో టీఎస్ సిపిఎస్ ఈయు రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ గడ్డం వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, మండల బాధ్యులు బాలయ్య, శ్రీనివాస్ రెడ్డి,కృష్ణయ్య, కొండయ్య, వెంకట్రాములు,విజయ్ కుమార్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# వీఓఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**ధర్నాకు మద్దతు తెలిపిన సర్పంచ్ ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీనరసింహారెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



తెలంగాణ రాష్ట్రంలో వీఓఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీనరసింహారెడ్డి డిమాండ్ చేశారు. కడ్తాల్ మండల కేంద్రంలో విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు (వీఓఏలు) చేపట్టిన ధర్నా కార్యక్రమానికి ఆయన బుధవారం హాజరై, వారికి పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల బలోపేతానికి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి వీఓఏలు ఎంతో శ్రమిస్తున్నారని కొనియాడారు. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం ఆలస్యం చేయడం సరికాదన్నారు. వీఓఏల వేతనాలు 20,000 వరకు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, జీఓ నెం:58 కి సవరణలు చేయాలని మరియు గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వివోఏలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని, పరిష్కారమయ్యే వరకు పార్టీ తరపున మద్దతు కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారి డిమాండ్లను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కవిత, మండల ప్రధాన కార్యదర్శి ప్రమీల,మండల జ్యోతి, వివోఏలు చంద్రశేఖర్,వినోద్,లావణ్య, వనిత, శైలజా, మండల పరిధిలోని వీఓఏలు, నాయకులు మాదారం గణేష్ గౌడ్ గుర్లకుంట రవి నాయక్, గురిగల్ల రామచంద్రయ్య, కోసిక యాదయ్య, ముస్లి మహేష్,సిద్దిగారి వెంకటేష్,మాధారం మహేష్ గౌడ్,గుడెపు మహేష్,జర్పుల పాండు నాయక్,రాజు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

## తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి,



**అకాల వర్షం కారణంగా నష్టపోయిన అన్నదాతని ఆదుకోవాలి,**
**బీఆర్ఎస్ పార్టీ నాయకులు దారమోని గణేష్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి మండలం ఎలికట్ట గ్రామంలో నిన్న రాత్రి కురిసిన వర్షం కారణంగా గ్రామంలో రైతులు పెద్ద ఎత్తున ఎండిన ఒడ్లు కాలువలై కొట్టుకుపోవడంతో రైతు బాధను ఓదార్చడం కోసం వెళ్ళిన కల్వకుర్తి బీఆర్ఎస్ నాయకులు. ఎల్లికట్ట గ్రామంలో రైతులు ఎండిన వడ్లు వర్షం కారణంగా నీటిని మునగటంతో గగ్గోలు పెడుతున్నారు.ఐన కూడా రాష్ట్ర ప్రభుత్వం రైతు పండించిన వరి ధాన్యాన్ని సమయానికి కొనకపోవడం వడ్లను నింపుకోవడానికి కనీసం గన్ని బ్యాగులు (సంచులను) కూడా సమయానికి సరఫరా చేయకపోవడం చేత కల్లాలలో ఎండిన వడ్ల వర్షానికి కొట్టుకుపోవడం జరిగింది. ఒక్క గ్రామంలోనే సుమారు నాలుగు ఐదు టన్నుల ఒడ్లు వర్షం దాటికి తడిసి కాలువల వెంట కొట్టుకుపోవడం జరిగింది. ఇలా నియోజకవర్గ వ్యాప్తంగా రైతుల దగ్గర కల్లాలలో వడ్లు కొనే పరిస్థితి లేకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు.

**ఇప్పటికీ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటు.**

నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ హయాంలో రైతుల వద్దకే వచ్చి ఎప్పటికప్పుడు వడ్లను కొనుగోలు చేసి అదే రోజు రైతుల అకౌంట్లో వరి ధాన్యం డబ్బులు వేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిది.ప్రతి సంవత్సరం పంటలు వేసుకునే ముందు రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాలో వేసి రైతు పెట్టుబడి సహాయం అందించిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిధి.రైతు వ్యవసాయనికి 24 గంటల విద్యుత్తు సరఫరా చేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిధి కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రోజు రైతులు రోడ్ల పై కొచ్చి తన రైతులు పడుతున్న ఇబ్బందులను గురించి గగ్గోలు పెడుతున్న కనీసం రైతు గోడును వినే పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం లేకపోవడం సిగ్గుచేటు. రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వనికి రైతులను ఆదుకోవాలని చిత్తశుద్ధి కనీసం లేకపోవడం బాధను కలిగిస్తుందని ధారమోని గణేష్ ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ యకల భీమయ్య, ఉపసర్పంచ్ కేశవులు ,గ్రామ అధ్యక్షుడు కంఠం రవి, యాకూబ్ మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి మార్కెట్‌లో ధాన్యం దందా..?

**రైతులు ధాన్యం నిలువచేసే గోదాంలో దళారుల అడ్డా..**
**రైతులను మోసం చేస్తూ కోట్ల రూపాయల అక్రమాలా..!**
**అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతున్న రైతులు**
**ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు చేయాలంటూ డిమాండ్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)





కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తా మార్కెట్‌లో ధాన్యం కొనుగోళ్ల పేరుతో భారీ అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. రైతుల వద్ద నుంచి తక్కువ ధరలకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్న దళారులు, అదే ధాన్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తూ కోట్ల రూపాయలు అక్రమంగా ఆర్జిస్తున్నారని రైతులు, స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. మార్కెట్‌లో జరుగుతున్న ఈ వ్యవహారంలో కొంతమంది అధికారులు, ఏజెంట్లు, దళారులు కుమ్మక్కై ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని దారి మళ్లిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మార్కెట్ ఫీజులు, అధికారిక రుసుములు ప్రభుత్వ ఖజానాకు చెల్లించకుండా ధాన్యాన్ని రహస్యంగా మిల్లులకు తరలిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల కష్టార్జిత పంటను తక్కువ ధరలకు కొనుగోలు చేసి, వారి అజ్ఞానాన్ని ఆసరాగా చేసుకుని దళారులు భారీ లాభాలు పొందుతున్నారని పలువురు రైతులు వాపోతున్నారు. కనీస మద్దతు ధర కంటే తక్కువకు కొనుగోళ్లు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించగా, నేను బదిలీ అయ్యాను, మాకు సమాచారం లేదు, మార్కెట్‌లో ఉన్న దళారులకే వివరాలు తెలుసు అంటూ బాధ్యతారాహిత్యంగా సమాధానాలు ఇచ్చినట్లు స్థానికులు వెల్లడించారు. అధికారుల ఈ నిర్లక్ష్య వైఖరిపై రైతు సంఘాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అధికారులపై చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని సూచించారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా పేదింటి నిర్మాణాలకు సిమెంట్ అందజేత



**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన మీసాల శ్రీశైలం తండ్రి కృష్ణయ్య, దొరుబాయి అంజయ్య తండ్రి రామయ్య నిరుపేద కుటుంబానికి చెందినవారు కావడంతో వారు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడం తో స్థానిక నాయకుల ద్వారా మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ నీ సంప్రదించగా వెంటనే స్పందించి బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో సిమెంట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సహాయం పొందిన నిరుపేద కుటుంబా సభ్యులు ఉప్పల వెంకటేష్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల-శ్రీశైలం యాదవ్ ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు మాజీ ఉప సర్పంచ్ యెన్నం మోహన్ రెడ్డి మాజీ ఎంపిటిసి కటికెల భీమమ్మ-యాదయ్య మాజీ సర్పంచ్ మణెమ్మ-యాదయ్య బీ ఆర్ఎస్ సీనియర్ నాయకులు: మీసాల రాములు,మీసాల అంజయ్య,వార్డు సభ్యులు కాకి రామచంద్రయ్య,లాలమ్మ-జంగయ్య,మాజీ వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు,యువ నాయకులు: చెరువు సొసైటీ జనరల్ సెక్రెటరీ చిల్కం శేఖర్,సప్పిడి పాండు,పబ్బ సంపత్ కుమార్,రొయ్యల రమేష్,శివ కుమార్,మీసాల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ స్లాబ్ నిర్మాణం పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలంలోని వెల్దల్ గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా కల్వకోలు లలిత భర్త పేరు జంగయ్య ఇంద్రమ్మ ఇంటి స్లాబ్ పనులకు పూజ చేసి పనులు ప్రారంభించిన , ఇందిరమ్మ కమిటీ సభ్యులు , అశోక్ బాబు ,నర్సింలు, పుల్జాల విష్ణు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అజీజ్,, నాయకులు లింగం యాదవ్, లకు మల్ల మల్లేష్, శ్రీను, తిరుపతయ్య, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

**బాధితులకు చెక్కు అందజేసిన కాంగ్రెస్ నాయకులు**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలం మాదాయ పల్లి గ్రామానికి చెందిన ఆయిల్ అనసూయ, భయ్యా సైదమ్మ , అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోనీ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందడం జరిగింది స్థానిక నాయకులు మరియు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన ముఖ్యమంత్రి బి సహాయనిధి చెక్కులు లబ్ధిదారులు ఆయిల్ అనసూయ 24500 రూపాయలు, చెక్ భయ్య సైధమ్మ 16000 వేల రూపాయలు, చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో,వెల్జాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అజీజ్ మాదాయ పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు గ్రామ ఉపసర్పంచ్ చిల్కం ఆంజనేయులు, వార్డు సభ్యులు మదిగట్ల యాదయ్య ,బయ్య ఇస్తారి, ఆయిల్ శ్రీనివాస్ గౌడ్, భాస్కర్ తో కలిసి లబ్ధిదారులకు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామస్తులు , కాంగ్రెస్ నాయకులు గౌరయ్య, నెహ్రూ బాబు, శీలం శ్రీను, ముదిగొండ పెంటయ్య, చెన్నయ్య, వెంకటేష్ ,తది తరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు మరో ముందడుగు

**మహిళా వీవో భవన నిర్మాణానికి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ భూమిపూజ**

అగ్నిధార న్యూస్,(రామగుండం):

మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాధి అవకాశాల పెంపుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. పాలకుర్తి మండలంలోని పాలకుర్తి గ్రామంలో మహిళా వీవో భవన నిర్మాణ పనులకు బుధవారం ఆయన భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, అభివృద్ధి కార్యకలాపాల నిర్వహణకు ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామీణ మహిళలను మరింత బలోపేతం చేసి వారి సామాజిక--ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. మహిళా సంఘాల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు పెరిగి కుటుంబాల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావడానికి ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మండల అధ్యక్షుడు, సర్పంచ్, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ

**శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ (ఈద్-ఉల్-అదా) పండుగ సందర్భంగా తలకొండపల్లి మండలంలోని అన్ని గ్రామాల ముస్లిం, మైనార్టీ సోదర సోదరీమణులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నేడు జరుపుకోనున్న బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఈ సందర్భంగా మాట్లాడుతూ, బక్రీద్ పండుగ త్యాగం, సహనం, జాలి, దయ, సేవా గుణాలను ప్రతిబింబిస్తుంది. ఈ పవిత్ర పండుగను నియోజకవర్గంలోని అన్ని మండలాల ముస్లిం, మైనార్టీ సోదరులతో పాటు కుల, మతాలకు అతీతంగా ప్రజలంతా సోదరాభావంతో, ఐక్యంగా జరుపుకోవాలి అని పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరూ తమ జీవితంలో త్యాగం, సహనం, ప్రేమ, దయాగుణాలను అలవర్చుకోవాలి. ఈద్గాలు, మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించుకొని, బక్రీద్ పండుగను సంబురంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి. అని ఆయన కోరారు. ఈద్-ఉల్-అదా పండుగ ప్రతి కుటుంబంలో సుఖ సంతోషాలు, శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని, అల్లా దీవెనలు అందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నియోజకవర్గ ప్రజలందరికీ, ముఖ్యంగా ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి.

## మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహా రెడ్డి.**

అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)

కడ్తాల్ మండల పరిధిలో నిన్న రాత్రి కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా తీవ్రంగా నష్టపోయిన మామిడి రైతులను ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన ఆదుకోవాలని కడ్తాల్ గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహా రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన కడ్తాల్ మండల పరిధిలోని పలు దెబ్బతిన్న మామిడి తోటలను పరిశీలించి, నష్టపోయిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ నరసింహా రెడ్డి మాట్లాడుతూ సంవత్సరమంతా కష్టపడి, పెట్టుబడులు పెట్టి చేతికొచ్చే సమయానికి అకాల వర్షాలు, బలమైన ఈదురు గాలులు ముంచేయడంతో మామిడి కాయలు నేలరాలాయి. దీంతో రైతులు కోలుకోలేని విధంగా నష్టపోయారు. ఇప్పటికే అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులకు ఈ ప్రకృతి వైపరీత్యం మరింత శాపంగా మారిందని అన్నారు. ప్రభుత్వం అలసత్వం వీడి వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి, మండల వ్యాప్తంగా దెబ్బతిన్న మామిడి తోటల నష్టాన్ని అంచనా వేయాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన ప్రతి మామిడి రైతుకు ఎకరాకు ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకోవాలని, నేలరాలిన కాయలను అమ్ముకోవడానికి రైతులకు రవాణా సౌకర్యం మరియు మార్కెట్‌లో మద్దతు ధర లభించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.కష్టాల్లో ఉన్న అన్నదాతలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకొని ధైర్యం కల్పించాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, బాధిత రైతులు పాల్గొన్నారు.

## విద్యావేత్త సదానందం గౌడు నీ సన్మానించిన ఆర్టీసీ జేఏసీ నాయకులు..



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

మలిదశ తెలంగాణ ఉద్యమకారులు, సామాజిక విద్యావేత్త అయిల్ సదానందం గౌడు కి యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీచే చెన్నై లోని భారతీయ విద్యా భవన్ లో మే 17 ఆదివారం రోజున డాక్టరేట్ పురస్కారం పొందిన సందర్భంగా ఆర్టీసీ జేఏసీ నాయకులు టీఎన్జీవో భవన్లో సదానందం గౌడ్ ,నీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అభినందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారుడు, సామాజిక విద్యావేత్త అయిల్ సదానందం గౌడు ని డాక్టరేట్ పురస్కారంతో గౌరవించడం మన కల్వకుర్తి ప్రాంతానికి గర్వకారణం అని పేర్కొన్నారు.తలకొండపల్లి మండలం, చెన్నంపల్లి గ్రామంలోని సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన సదానందం గౌడు ప్రభుత్వ హస్టల్లో చదువుకోని ప్రసిద్ధ ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఎ, ఎంఫీ ల్, బి.ఎడ్, సెట్ లో ఫస్టు క్లాసులో పట్టా పొందారు.విద్యా రంగంలో గత 26 ఏండ్లుగా లెక్చరర్ గా వారు చేసిన సేవలు ,పర్యావరణ పరిరక్షణకై చేసిన కృషి, సామాజిక సేవలకు గుర్తింపుగా ఈ గౌరవ డాక్టరేట్ అవార్డు అందజేశారని ఆనంద్ కుమార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో , బి ఎస్ గౌడ్, మల్లయ్య, భాను ప్రకాష్, స్వామి, హరి, తిరుపతి, లక్ష్మయ్య, పాపయ్య, జంగయ్య, నరేందర్, శేషమ్మ, వనజ, మంజుల, అరుంధతి, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాల ఇంటి నిర్మాణానికి చేయూత

**సిమెంట్ బస్తాలు అందజేసిన సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



తలకొండపల్లి మండలం లోని చీపునుంతల గ్రామంలో ఇండ్లు కట్టుకొని సంవత్సరాలు గడుస్తున్న సిమెంట్ చేయించుకోలేని పరిస్థితిలో ఉన్న కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలే రవీందర్ రెడ్డి సహకారంతో, గ్రామంలోని పసునూరి ముత్యాలు, పసునూరి బాలస్వామి మల్తూకార్ కొత్త నారంజి, గుమ్మడి లలితమ్మ, మొదలగువారి ఇండ్లకు సిమెంట్ పంపిణీ చేయడం జరిగింది. గ్రామంలో సిమెంటు లబ్ధి పొందిన కుటుంబాలు మాలె రవీందర్ రెడ్డి కి సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రామచంద్ర రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్రాజీ రెడ్డి, మాజీ సర్పంచ్ బండి రఘుపతి, వార్డు సభ్యులు శారద, అంజమ్మ నాయకులు రమేష్, పెంటయ్య, పరమేష్, ప్రశాంత్, నరసింహ, యాదయ్య, గోపాల్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# తరుగు పేరిట కొనుగోలు కేంద్రాలలో మిల్లర్ల అక్రమాలు

ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి

రైతు దీక్షలో పాల్గొన్నా బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, మర్రి జనార్ధన్ రెడ్డి,

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)






వంగూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహా రైతు ధర్నాలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, అచ్చంపేట నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ లు ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రైతులతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ అన్నారు ,కాంగ్రెస్ పార్టీ అధికారంలో బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది. కేసీఆర్ మళ్ళీ సీఎం కావడం ఖాయమని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని రైతులకు మోసం చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో రైతులకు గోనె బస్తాలు లేక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని,దుంధుభి వాగు నుండి అక్రమ ఇసుక రవాణాకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సహకరిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో రైతు భరోసా కాదు మైనర్ బాలికలకు భరోసా కల్పించాలని అన్నారు, అనంతరం తాసిల్దార్ కార్యాలయానికి రైతులతో కలిసి ర్యాలీగా వెళ్లి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గణేష్ రావు,పోకల మనోహర్,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి,మండల నాయకులు నరేందర్ రావు, వెల్దండ మండల మాజీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జోగయ్య, నిరంజన్,సర్పంచ్ కొండల్ యాదవ్,స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరంజన్,అన్ని గ్రామాల సర్పంచ్లు మరియు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రూ.4.18 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నగరాన్ని నివాసయోగ్యంగా, ఉపాధి కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం

ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్

అగ్నిధార న్యూస్,( రామగుండం):



రామగుండం నగరాన్ని నివాసయోగ్యమైన నగరంగా, విద్యా--ఉపాధి కేంద్రంగా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని రామగుండం ఎమ్మెల్యే ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ తెలిపారు. డీఎంఎఫ్టీ నిధులు రూ.4.18 కోట్లతో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు బుధవారం టీచర్స్ కాలనీలో మేయర్ మహంకాళి స్వామితో కలిసి శంకుస్థాపన చేశారు. 26, 02 డివిజన్లలో సీసీ, బీటీ రోడ్ల నిర్మాణం, 48వ డివిజన్లో వర్షపు నీటి కాలువ, 49వ డివిజన్తో పాటు ఇతర ప్రాంతాల్లో ప్రహరీ గోడల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.800 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, మరో రూ.400 కోట్ల నిధుల మంజూరుకు కృషి చేస్తున్నామని చెప్పారు. త్వరలో ఎనిమిది కొత్త నీటి ట్యాంకులను నిర్మించి నగరమంతా 24 గంటల తాగునీటి సరఫరా అందించేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి వీధిలో మౌలిక వసతులు కల్పించేందుకు అవసరమైన నిధులను సమీకరిస్తున్నామని పేర్కొన్నారు. నిధుల కొరతతో నిలిచిపోయిన కోర్టు భవన నిర్మాణాన్ని పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతున్నందున విద్యార్థులను అక్కడే చేర్పించాలని సూచించారు. ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను పూర్తిగా తిరిగి స్వాధీనం చేసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. నగరంలో అందుబాటులో ఉన్న స్థలంలో హరిత హోటల్ నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు టీచర్స్ కాలనీలో వర్షాకాలంలో వరద ప్రభావం లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కాలువలను ఆక్రమించి నిర్మించిన కట్టడాలను తొలగించేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. గతంలో రహదారుల సమస్యలు తీవ్రంగా ఉన్న టీచర్స్ కాలనీ, కేఎస్ఆర్ కాలనీ, ఆర్టీసీ కాలనీల్లో నాణ్యమైన రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. చివరి ఇంటివరకు రోడ్లు, యూజీడీ, మంచినీటి పైపులు, వీధి దీపాల సదుపాయాలు కల్పించామని పేర్కొన్నారు.

కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), మున్సిపల్ కమిషనర్ జె. అరుణ శ్రీ, కార్పొరేటర్లు రేణికుంట్ల నిర్మల, సాగి సంతోష్ రావు, వెంగళ బాపు, బాలసాని తిరుపతి, దాసరి సాంబమూర్తి, బదావత్ నర్సమ్మ, భాగ్యలక్ష్మి, సత్యప్రసాద్, ఎస్ఈ గురువీర తదితరులు పాల్గొన్నారు.

## రచ్చగుట్ట తవ్వకాలు వెంటనే నిలిపివేయాలి

అనుమతులు రద్దు చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్

పెద్దంపేటలో జిల్లా ముఖ్య సమావేశం

అగ్నిధార న్యూస్ ,(రామగుండం):

అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామంలోని చారిత్రక, ప్రకృతి సంపదగా పేరుగాంచిన రచ్చగుట్టను కాపాడాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు డిమాండ్ చేశారు. రచ్చగుట్ట తవ్వకాల కోసం ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేసి, అక్రమ మట్టి తవ్వకాలను నిలిపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం పెద్దంపేట గ్రామంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా ముఖ్య సమావేశంలో పార్టీ పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి దాముఖ లచ్చన్న, ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎల్ భీమన్న మాట్లాడారు. గ్రామ ప్రజల ప్రకృతి సంపదగా ఉన్న రచ్చగుట్టను అక్రమార్కులు తవ్వుతూ మట్టిని తరలిస్తున్నారని ఆరోపించారు. రైల్వే, రహదారి పనుల పేరుతో చారిత్రక నేపథ్యం కలిగిన రచ్చగుట్టను కనుమరుగుచేసేందుకు ప్రభుత్వం, కొందరు రాజకీయ నాయకులు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రచ్చగుట్టను కాపాడేందుకు ముందుంటామని అధికార పార్టీ, గ్రామ పాలకవర్గం చేసిన ప్రకటనలను స్వాగతిస్తున్నామని, అయితే మాటలకే పరిమితం కాకుండా తవ్వకాలను నిలిపివేసేలా చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికీ తవ్వకాలు కొనసాగుతుండటం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. గ్రామ పాలకవర్గం న్యాయస్థానాన్ని ఆశ్రయించినప్పటికీ కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా మట్టి తవ్వకాలు కొనసాగించడం బాధాకరమని పేర్కొన్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో కాలుష్యం పెరిగి ప్రజల జీవన విధానంలో మార్పులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పెద్దంపేట గ్రామానికి ప్రకృతి సంపదగా ఉన్న రచ్చగుట్టను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. పోరాట వారసత్వం కలిగిన పెద్దంపేట గ్రామ ప్రజలంతా రచ్చగుట్ట పరిరక్షణ కోసం ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అంతర్గాం మండల నాయకులు బి. రామ్ చందర్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

ఓపెనర్ల నుంచి ఆరో బ్యాటర్ వరకూ అందరూ దంచికొట్టగల సమర్థులే. ఇదివరకే తమ వైల్డ్‌ఫైర్ ఆటతో ఐపీఎల్ రికార్డు స్కోర్‌ను షేక్ చేసిన రికార్డు ఉండనే ఉంది. ఇంకేముంది ఎలిమినేటర్‌లో 244 పరుగుల లక్ష్యాన్ని సన్‌రైజర్స్ హైదరాబాద్ ఉఫ్‌మనిపిస్తుందనుకుంటే.. అనూహ్యంగా కుప్పకూలింది. పదిహేనేళ్ల వైభవ్ సూర్యవంశీ(97) ఊచకోతతో డీలా పడిన హైదరాబాద్‌ను జోఫ్రా ఆర్చర్(58-3) పవర్ ప్లేలోనే పడగొట్టాడు. ఓపెనర్లను ఇషాన్(33) ఔట్ చేసి మ్యాచ్‌ను రాజస్థాన్ వైపు తిప్పాడు. నితీశ్ రెడ్డి(38) కాసేపు నిలబడినా ఆరెంజ్ ఆర్మీ ఘోర ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించింది. అదిరే విక్టరీ కొట్టిన రాజస్థాన్ మే 29న క్వాలిఫయర్ 2లో గుజరాత్ టైటాన్స్‌ను ఢీకొట్టనుంది.

చావోరేవో పోరులో బ్యాటర్లు, బౌలర్ల వైఫల్యంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇంటిదారి పట్టింది. ఎలిమినేటర్‌లో చెత్తాటతో రెండో టైటిల్ వేటను నాకౌట్ దశలోనే ముగించింది. ప్లాన్ ఏ, ప్లాన్ బీ, ప్లాన్ సీ ఉందన్న కమిన్స్ సేనకు వణుకు పుట్టిస్తూ వైభవ్ సూర్యవంశీ(97) సిక్సర్ల మోతతో భారీ స్కోర్ కొట్టిన రాజస్థాన్.. ఆర్చర్(58-3) నిప్పులు చెరగడంతో పవర్ ప్లేలోనే మ్యాచ్‌ను తమ గుప్పిట్లోకి తీసుకుంది. టాపార్డర్ కూలినా.. క్లాసెన్(18) ఉన్నాడులే అనే సన్‌రైజర్స్ ధైర్యాన్ని యశ్ పంజా లాగేసుకున్నాడు. క్లాసెన్‌ను అతడు ఎల్బీగా ఔట్ చేయగా ఓటమి ఖాయమైంది. భారీ విజయంతో క్వాలిఫయర్‌కు 2కు దూసుకెళ్లింది.

### అభిషేక్ డకౌట్

ప్లే ఆఫ్స్‌లో ఓడితే మరో అవకాశం ఉండదని తెలిసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ పేలవ ప్రదర్శనకు మూల్యం చెల్లించుకుంది. 244 పరుగుల లక్ష్యం పెద్దది కావడంతో దూకుడుగా ఆడి తలోక అర్థ శతకంతో గెలిపిస్తారనుకుంటే టాపార్డర్ బ్యాటర్లు చేతులెత్తేశారు. అందుకు కారణం ఆదిలోనే సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను జోఫ్రా ఆర్చర్(58-3) గట్టి దెబ్బ కొట్టడమే. ఓపెనర్ అభిషేక్ శర్మ(0)ను రెండో బంతికే డకౌట్ చేసిన అతడు.. సిక్సర్లతో వేగంగా ఆడుతున్న ఇషాన్ కిషన్(33)ను స్లో బంతితో బోల్తా కొట్టించాడు.

## అకాల వర్షాలతో రైతులకు భారీ నష్టం

రైతన్నలకు అండగా నిలవాలి: కోరుకంటి చందర్

తడిసిన ధాన్యాన్ని బేషరతుగా కొనుగోలు చేయాలని డిమాండ్

అగ్నిధార న్యూస్ ,(రామగుండం,):

రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వరి, మొక్కజొన్న తదితర పంటలు తీవ్రంగా దెబ్బతినడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రామగుండం ఇంచార్జి కోరుకంటి చందర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ, రైతులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల వల్ల మార్కెట్ యార్డుల్లో రైతులు తమ ధాన్యం, మొక్కజొన్నను కోల్పోతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వ అసమర్థత, ముందుచూపు లేకపోవడం వల్లే రైతులు ఈ దుస్థితిని ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యం కారణంగా రైతుల ఆరుగాలం కష్టం కళ్లముందే నీళ్లపాలవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డుల్లో వర్షానికి తడిసిన వరి, మొక్కజొన్న తదితర ధాన్యాన్ని తేమ శాతం, తరుగు వంటి సాకులు చెప్పకుండా కనీస మద్దతు ధరకు ప్రభుత్వమే బేషరతుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మిగిలిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులకు సరిపడా టార్పాలిన్ కవర్లు తక్షణమే అందుబాటులో ఉంచాలని, మార్కెట్ యార్డుల్లో విద్యుత్ సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కరెంటు లేక సెల్‌ఫోన్‌ల వెలుతురులో రైతులు తమ ధాన్యాన్ని కాపాడుకునేందుకు పడుతున్న అవస్థలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. రైతు కంటతడి పెడితే ఏ ప్రభుత్వానికీ మనుగడ ఉండదని హెచ్చరించారు.

ఈ విపత్కర పరిస్థితుల్లో రైతాంగానికి అండగా నిలవాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన కోరుకంటి చందర్, రామగుండం నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తమ పరిధిలోని అన్ని ఐకేపీ సెంటర్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని సూచించారు. రైతుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.



## ఆదివరహ స్వామికి పూజలు.....

అగ్నిధార న్యూస్ కమన్పూర్

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కేకే కమిటీలో సభ్యుడుగా అవకాశం కలిగించాలని కోరుతూ బుధవారం కమాన్పూర్ ఆది వరహాస్వామి టెంపుల్ ల్లో పూజలు నిర్వహించినా రామగిరి కమాన్పూర్ మండలాల తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు నాయకురాల్లు కార్యక్రమంలో పాల్గొని ఘనంగా ఆదివరహ స్వామి పూజలు చేసి గత 9 సంవత్సరాల క్రితం ఉద్యమకారుల పోరాన్ని రిజిస్ట్రేషన్ చేయించి ఉద్యమకారుల కోసం నిరంతర పోరాటం చేసి పది సంవత్సరాలు నిద్రపోయిన ఉద్యమకారులను నిద్రలేపిన డాక్టర్ చీమ శ్రీనివాస్ కి రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యలో వేసిన కేకే కమిటీలో అవకాశం వచ్చేలా చూడాలని ఆభగవంతుని మనస్ఫూర్తిగా వేడుకున్నారు మే 31 నా హైదరాబాద్ బషీర్ బగ్ ప్రెస్ క్లబ్ ముఖ్య కార్యకర్తల సమావేశము ఉన్నది కాబట్టి 33 జిల్లాల నుంచి ముఖ్య కార్యకర్తలందరూ ఉదయం 12 గంటల వరకు బషీర్ బగ్ ప్రెస్ క్లబ్ కు చేరుకోవాలని కోరడమైనది. ఈకార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతూ జ్యోతి రెడ్డి తెలంగాణ తొలి మలి చివరదశ ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం ముదిరాజ్ రాష్ట్ర కార్యదర్శి బత్తుల శంకర్ కమాన్పూర్ మండలం అధ్యక్షులు దాసరి రామస్వామి ఉపాధ్యక్షులు అనవేన భూమయ్య కార్యదర్శి దండేపల్లి రాజయ్య కోశాధికారి అవునూరి నర్సయ్య ఉద్యమకారుడు గుంద్రాతి మల్లయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా ఆదివరహ స్వామిని పూజించి వేడుకున్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

అగ్నిధార న్యూస్,( రామగుండం):

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని గౌతమి నగర్‌లో బుధవారం నిర్వహించిన అయ్యప్ప స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం మాట్లాడుతూ... ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని అయ్యప్ప స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తి, ఆధ్యాత్మికత సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో సానుకూల భావనలు పెంచి సామాజిక సమగ్రతకు దోహదపడతాయని ఎమ్మెల్యే అన్నారు. ఆలయ అభివృద్ధికి భక్తుల సహకారం అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పచ్చి రొట్టె విత్తనాల పంపిణీలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

అగ్నిధార న్యూస్,(రామగుండం):

రైతుల ఆదాయం పెంపుతో పాటు భూమి సారవంతం, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. పాలకుర్తి మండలంలో బుధవారం రైతులకు 50 శాతం రాయితీపై పచ్చి రొట్టె విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు విత్తన సంచులను అందజేశారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...**

"పొగ లేని పొలం -- రోగం లేని గ్రామం" అనే నినాదంతో రైతులు పంట అవశేషాలు, గడ్డి, కొయ్యలను కాల్చకుండా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. గడ్డి తగలబెట్టడం వల్ల గాలి కాలుష్యం పెరగడమే కాకుండా నేల సారం తగ్గే ప్రమాదం ఉందన్నారు. పంట అవశేషాలను శాస్త్రీయ పద్ధతుల్లో వినియోగిస్తే భూమి సారవంతం పెరిగి దిగుబడులు మెరుగుపడతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది వానాకాలం ముందు రైతులకు 50 శాతం సబ్సిడీపై పచ్చి రొట్టె, జీలుగ, జనుము విత్తనాలను అందజేస్తోందని పేర్కొన్నారు. ఈ విత్తనాలు భూమిలో సేంద్రియ పదార్థాన్ని పెంచి పంటల ఉత్పాదకతకు దోహదపడతాయని చెప్పారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచే దిశగా రుణమాఫీ, వ్యవసాయ పనిముట్లపై సబ్సిడీ, నాణ్యమైన విత్తనాల పంపిణీ వంటి కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే వివరించారు. అనంతరం పంట అవశేషాలను కాల్చడం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించే పోస్టర్‌ను ఆవిష్కరించారు. రైతులు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే విధంగా వ్యవసాయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో రామగుండం ఏఎంసీ చైర్మన్, కన్నాల సింగిల్ విండో చైర్మన్, వ్యవసాయ శాఖ అధికారులు, ఎంపీడీవో, ఎస్‌హెచ్ఓ, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## గుంటూరుపల్లిలో మహిళా సంఘ భవన నిర్మాణానికి భూమిపూజ

మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

అగ్నిధార న్యూస్ ,(రామగుండం):

పాలకుర్తి మండలంలోని గుంటూరుపల్లి గ్రామంలో మహిళా సంఘాల సమాఖ్య భవన నిర్మాణానికి రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ బుధవారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల అభివృద్ధి, ఆర్థిక పురోగతి, స్వయం ఉపాధి అవకాశాల పెంపు కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. మహిళా సంఘాలకు శాశ్వత వేదికగా ఈ భవనం ఉపయోగపడటంతో పాటు వారి సమావేశాలు, కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు దోహదం చేస్తుందని తెలిపారు. గ్రామీణ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తోందని, మహిళల ఆర్థిక--సామాజిక స్థితిగతుల మెరుగుదలకు ఇలాంటి భవనాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. మహిళా సంఘాల బలోపేతంతో గ్రామాభివృద్ధి మరింత వేగవంతమవుతుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



